గెడా రంగారావు

# బ్లూ ఫిలింస్

## మల్లాది వెంకటకృష్ణమూర్తి.

"ఏమిటి ఈమధ్య కొంచెం పరధ్యాన్నంగా వుంటున్నారు?" అడిగింది విహారిని, అతని భార్య.

"ఏం లేదు. మామూలుగానే వున్నానుగా."

నవ్వాడు విహారి ప్రయత్నపూర్వకంగా, మామూలుగా నవ్వినట్లుగా.

"ఇదివరకులాగా హుషారుగా వుత్సాహంగా వుండటం లేదు. ఏదో చింతపడుతున్నారు."

"అంతా నీ భ్రమ డియర్. ఐయామ్ ఆల్ రైట్."

అన్నాడు విహారి తల విదిలించి.

"ఒంటరిగా వున్నప్పుడు సంగతి నేను చెప్పేది. మీరు

ఒంటరిగా, నాకు దూరంగా వున్నప్పుడు ఎందుకు అలా ఇబ్బందిగా ఫీల్ అవుతున్నారు ఏదో ఘోరం, జరగరానిపని జరిగినట్లుగా?" అడిగింది విహారి శ్రీమతి.

భార్య రెండు భుజాలచుట్టూ చెయ్యివేసి మీదికి లాక్కుని ఆప్యాయంగా ముద్దు పెట్టుకుని అన్నాడు విహారి:

"నువు దగ్గరుండు అందుకే. నువు లేకపోతేనే నాకు అలా వుంటోంది."

భర్తని వదలకుండా అలాగే ఇంకా మీదకి ఒరిగిపోయి అన్నది విహారి భార్య:

"హనీమూన్‌లో దుఃఖానికి చోటులేదు. వుండకూడదు. ఈ పదిహేను రోజులు మనం బయట ప్రపంచం సంగతి మర్చిపోవాలి. ఈ ప్రపంచంలో వున్నది కేవలం మనిద్దరమే అనుకోవాలి. మనిద్దరం ఒకరికోసం మరొకరు. అంతే. సుఖానికి తప్ప మరింక దేనికీ చోటు లేదు మనకి."

"అవును డియర్. అందుకే నా దగ్గరే వుండు ఎప్పుడూ" అన్నాడు విహారి, బయట లాన్సులోంచి లోపలికి తనభార్యని అలాగే ఎత్తుకుని వెళుతూ.

విహారి భార్య తన భర్త కౌగిలికి అలాగే వుండిపోయింది, తన్మయత్వంతో కళ్లు మూసుకుని. కాళ్లు నేలకి తగలడంలేదు. హాయిగా వుంది.

మంచంమీద పడేసాడు భార్యని విహారి. వెంటనే మీద పడ్డాడు. కిలకిలా నవ్వింది విహారి భార్య. నైట్ గౌన్ – వుల్లిపొరలాంటి గుడ్డతో చేసిన తెల్లటి నైట్ గౌన్—విహారి పైజామా లాల్చీలు ఒకదాన్నొకటి పలకరించి ముద్దుపెట్టుకుని నలిగిపోయాయి.

ఒక గంట తర్వాత విహారి భార్య అడిగింది విహారిని–

"ఏం తీసుకుంటారు?"

"నిన్ను."

మీదికి లాక్కున్నాడు నవ్వుతూ.

"మరోగంట ఆగాలి దొరగారు. తాగేందుకు ఏం తీసుకుంటారు?"

"పాలు."

"పాలు?"

"లేవా?"

"వున్నాయి. 'పాలు' అనేటప్పుడు మీ కళ్లు ఎటు చూసాయో తెలుసా? వాటిని అదుపులో పెట్టుకోండి."

"అబ్బో - రాణిగారికి కోపం వచ్చిందే?"

పావు గంటలో ప్లాస్టిక్ కప్పూ సాసర్‌తో వచ్చింది విహారి భార్య. పాలు ఒక గుక్క తాగి అడిగాడు విహారి భార్యవంక చూచి, కన్నుకొడుతూ-

"దీంట్లో ఏం కలిపావు?"

"ఏం కలిపాను?"

"రుచి మారిందే. మామూలు పాలలా లేవు."

"చాక్లెట్ పౌడర్ కలిపాను. చాక్లెట్ రుచి అది."

"అవునవును థాంక్స్."

పాలు త్రాగేశాడు ఒక్కసారిగా విహారి మొత్తం.

"మీరు విశ్రాంతి తీసుకోండి పడుకొని. నేను ఇప్పుడే వస్తాను" అన్నది విహారి భార్య.

"ఎక్కడికి?" అడిగాడు విహారి.

"కమాండర్ విహారిగారూ నేనేం మాయమయిపోను" చిన్నగా నవ్వి ప్రక్క గదిలోకి నడిచింది. ఆ గదిలోంచి వంటగదిలోకి దారి వుందని తెలుసు విహారికి. బహుశ డిన్నర్ చేయడానికై వుండచ్చు.

పక్కమీద పడుకొనే కళ్లు మూసుకున్నాడు విహారి.

ఆలోచనలు క్రమంగా అలుముకోసాగాయి మెదడునిండా.

బంజారాహిల్స్. హైద్రాబాద్‌లోని, దాదాపుగా ఇంగ్లీష్ అక్షరం 'యు' ఆకారంలో వుండే బంజారాహిల్స్ మీద వున్న ఓ ఖరీదయిన ఇంట్లో వున్నాడు విహారి. కేవలం ధనికులు మాత్రమే వుండగలిగే బంజారాహిల్స్ నిండా అందమయిన భవనాలే వున్నాయి.

అన్నిటికన్నా ఎత్తుగా వున్న ప్రదేశంలో కట్టబడి వుంది కెప్టెన్ విహారి వుంటున్న భవంతి, రోడ్ నంబర్ సెవెన్‌లో.

రెండో అంతస్తులో, బెడ్‌రూంలోని కిటికీలోంచి చూస్తే కనబడుతాయి చుట్టుప్రక్కల వున్న యిళ్ళు, దూరంగా నగరం, హుస్సేన్‌సాగర్‌లోని నీళ్లు.

ఏకాంతంగా, అన్నిటికీ విసిరివేసినట్లు దూరంగా వున్న ఆ చోటు కావాలనే ఎన్నుకున్నాడు విహారి, తన హనీమూన్ కోసం.

విహారి వున్న బంగ్లాలో అన్ని వసతులూ వున్నాయి. ఫ్రిజ్‌డేర్, టెలిఫోన్, స్టీరియో రికార్డ్ ప్లేయర్, మోటార్ సైకిల్, కార్—మనిషి హాయిగా బ్రతకడానికి కావల్సినవన్నీ వున్నాయి.

ఆ బంగళా విహారి స్నేహితుడిది. బొంబేలో వ్యాపారం అతనికి. సంవత్సరంలో మూడు నెలలు మాత్రమే హైద్రాబాద్‌లో వుంటాడు. మిగతా నెలలు దాదాపుగా మూసే వుంటుంది ఎప్పుడూ. హనీమూన్ కోసం తన బంగళా అన్ని విధాలా సౌకర్యంగా వుంటుందని అతను విహారికి ఏర్పాటు చేసాడు ఆ బంగళాని ఇరవై రోజులు భార్యాభర్తలిద్దరూ వుండేందుకు.

చలికాలం నవంబర్ నెలంటే హైద్రాబాద్‌లో. నవంబర్ ఆఖరి వారం బంజారాహిల్స్ మీద గజగజ వణికించే చలి

కాపురం వుంటుంది. వూటీ, కొడైకెనాల్ బదులు హైద్రాబాద్ ఎన్నుకున్నాడు కమాండర్ విహారి.

ఇండియన్ ఏర్‌లైన్స్‌లో కమాండర్ విహారి. పెళ్ళి అవగానే నెల రోజులు శెలవు పెట్టాడు.

విహారి సిగరెట్ టిన్ అందుకుని పెదాల మధ్య సిగరెట్ వుంచుకుని, లైటర్‌తో సిగరెట్ వెలిగించుకున్నాడు. గుండెల దాకా సిగరెట్ పొగ పీల్చి వదిలి, ప్రక్కనే టేబిల్ మీద వున్న పుస్తకం అందుకున్నాడు, కొద్దిగా వణికే చేతులతో.

మామూలు పుస్తకం కాదది. నవల కాదు, పత్రిక కాదు. పుస్తకాల షాపులో అన్ని పుస్తకాలలాగా దొరకదు బాహాటంగా.

పోర్నోగ్రఫీకి సంబంధించిన పుస్తకం.

సెక్స్‌కి మించిన అసహ్యకరమయిన పుస్తకం.

మనిషి సౌఖ్యాన్ని పొందే పద్ధతులు విడమరిచే రంగుల పుస్తకం.

బూతు బొమ్మల పుస్తకం అది.

ఎక్కడ ముద్రించబడింది, ఎవరు ముద్రాపకులు మొదలయిన వివరాలేమీ లేవు దాంట్లో-బొమ్మలు మాత్రమే.

రంగుల్లో, మేలిరకం ఫారిన్ ఆర్ట్ పేపర్ మీద, ఫోటో ప్రాసెస్ పద్ధతిలో ముద్రింపబడింది అందంగా ఆర్టిస్టిక్‌గా.

పేజీలు తిప్పసాగాడు విహారి. కళ్ళముందు రకరకాల మొగ, ఆడ జతల ఫోటోలు నగ్నంగా వివిధ భంగిమలలో కదిలిపోయాయి. ఒక పేజీమీద ఆగింది విహారి దృష్టి.

ఆ బొమ్మలో ఇద్దరు. మొగ, ఆడ.

మొగవాడికి ఇరవై లోపు, పద్దెనిమి దుండొచ్చు. ఆడపిల్లకి పధ్నాలుగో, పదిహేనో వుండచ్చు. ఇద్దరూ కలసి నగ్నంగా వున్నారు, తన్మయత్వంతో కళ్లు మూసుకుని.

ఇక ఆ బొమ్మని చూడలేక పక్కన పుస్తకం మూసి, సిగరెట్ పీల్చాడు మళ్ళీ ఊపిరితిత్తులదాకా. పుస్తకాన్ని టేబిల్ మీదకి గిరాటేసి, మంచం ప్రక్కనే వున్న స్లిప్పర్స్ తొడుక్కుని బయటకి నడిచాడు లాన్‌లోకి, దుప్పటి చుట్టు కుని.

చలిగా వుంది బయట బాగా అంత ఎత్తుమీద. ఆరు బయట. అయినా చలి అనిపించలేదు విహారికి. సిగరెట్ తాగుతూ ఆ బొమ్మల పుస్తకం గురించి, తను చూసిన ఆ బొమ్మల గురించి ఆలోచిస్తున్నాడు విహారి.

ఆ పుస్తకం పెళ్ళి కానుకగా వచ్చింది విహారికి, ఓ స్నేహితుడినుంచి. అందమయిన మనీలా కవరులో ప్రజెంట్ చేయబడింది, "విష్ యు ఎ హేపీ సెక్సువల్ లైఫ్" అని వ్రాయబడి.

కొన్ని క్షణాలు విహారి సిగరెట్ కాలుస్తూ, దూరంగా కనబడుతున్న మినుకుమినుకు మంటున్న దీపాల వంక చూస్తూ ఆలోచిస్తూండిపోయాడు.

## 2

"యస్ సార్?" అడిగాడు సేల్స్‌మేన్, కష్టమర్ని.

"మీ దగ్గర పుస్తకాలు దొరుకుతాయా?" అడిగాడు విహారి అతని కళ్ళలోకి చూస్తూ.

తల వూపాడు అతను.

"అన్ని రకాలు?"

"అంటే? ఏం కావాలి మీకు?" అడిగాడు సేల్స్‌మేన్ విహారిని.

"ఇలాంటి పుస్తకాలు దొరుకుతాయా?"

కోటు జేబులోంచి ఎడంచేత్తో ఓ పుస్తకం తీసి గాలిలో

పట్టుకుని సేల్స్‌మేన్ కళ్ళలోకి అలా చూస్తూనే అడిగాడు నెమ్మదిగా.

సేల్స్‌మేన్ ఆ పుస్తకం వంక కొన్ని క్షణాలు చూసి, నవ్వి అన్నాడు వెంటనే.

"ఈ రకంవా సార్!"

"ఉంటే చూపించు."

"ఈ షాప్‌లో లేవు."

సేల్స్‌మేన్ మొహంలో చిరునవ్వు గమనించిన విహారికి తేలికగా అర్థమయిపోయింది, సేల్స్‌మేన్‌కు ఆ పుస్తకాలు దొరికే చోటు గురించి తెల్సని.

"ఏ షాప్‌లో వుంటాయి?" అడిగాడు.

సేల్స్‌మేన్ చటుక్కున ఓ కాగితం అందుకుని, దాని మీద ఓ చిరునామా ఇంగ్లీష్‌లో వ్రాసి, విహారికి అందించి చెప్పాడు.

"ఈ చోటికి వెళ్ళండి సార్. మీకేం కావాలంటే అవి దొరుకుతాయి."

"గాంధీభవన్ రోడ్" బయటకి చదివాడు విహారి అతనందించిన కాగితం తీసుకుని.

"అవును. అక్కడ దొరుకుతాయి."

"థాంక్స్."

ఆ చిరునామా కాగితం జేబులో వేసుకుని బయటికి వచ్చాడు విహారి అబిడ్స్ ప్రాంతంలో వున్న ఆ పెద్ద పుస్తకాల షాప్ నుంచి, అతనికి అయిదు రూపాయలు టిప్ ఇచ్చి.

బయట తను ఎక్కి వచ్చిన మోటార్ సైకిల్ మీద ఎక్కి, స్టాండ్ తీసి స్టార్ట్ చేసి గాంధీభవన్ రోడ్ వైపు పోనిచ్చాడు మోటర్ సైకిల్‌ని, జవహర్‌లాల్ నెహ్రూ రోడ్ మీదుగా.

రెండు నిముషాలలో విహారి మోటార్ సైకిల్ దిగాడు "బుక్ లవర్స్" ముందు.

లోపలకి నడిచాడు. చిన్న షాప్ అది. ఎక్కువగా సెకండ్ హేండ్ పుస్తకాలే వున్నాయి షాప్ షో కేసుల నిండా. ఆ షాప్ లో అట్టే వ్యాపారం జరుగుతున్న సూచనలు ఏమీ లేవు.

ఓ ముసలతను, ముస్లిమ్, విహారి దగ్గరకి వచ్చి అడిగాడు బద్ధకంగా.

"క్యా హోనా భై?"

"ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ హైక్యా?" అడిగాడు విహారి.

తల అడ్డంగా వూపి అన్నాడు:

"ఆక్స్‌ఫర్డ్ కానై. దూసరా వాలే హై."

"కౌన్ సా?"

"షంకర్ నారాయణ్ కా హోంగా." అన్నాడు పుస్తకాల రేక్ వైపు తిరిగి.

"జార్ ఇస్ కితాబ్?" అడిగాడు విహారి.

ఆ ముసలతను వెనక్కి తిరిగి విహారి చేతిలో వున్న పుస్తకం వంక, విహారి మొహం వంక, మళ్ళీ పుస్తకం వంక చూసి అడిగాడు హిందీలో:

"క్యోం?"

"కామ్ హై" నవ్వుతూ అన్నాడు విహారి కౌంటర్ కు ఆనుకుంటూ.

"హై" అన్నాడు ముసలతను.

"దిఖావో ఫిర్."

ముసలతను ఆ షాప్ లోంచి చిన్న తలుపు తీసుకుని లోపలికి వెళుతూ, ఆగి విహారిని అడిగాడు.

"డిక్షనరీ?"

"నహీ" తల అడ్డంగా వూపి అన్నాడు విహారి.

"ఠీక్ హై."

అతను లోపలకి వెళ్ళగానే విహారి తలుపు దగ్గరకి గెంతి, తలుపు సందులోంచి లోపలికి చూసాడు. తర్వాత యధా స్థానంలోకి వచ్చి నిలబడ్డాడు.

రెండు నిముషాల తర్వాత చేతిలో నాలుగు పుస్తకాలతో బయటకి వచ్చాడు ఆ ముసలతను.

నాలుగూ విహారి ముందు పడేసి అన్నాడు:

"పచ్చాస్ రుపయా కా హై."

"ఒక్కొక్కటీ ఏభై రూపాయలా?" అడిగాడు విహారి హిందీలో.

"అవును." చెప్పాడు ముసలతను.

అట్టమీద ఓ అందమయిన ప్రౌఢ బొమ్మ మోకాళ్ళదాకా నగ్నంగా వుంది. పుస్తకం తెరచి చూడటానికి వీలు లేకుండా గ్లేజెడ్ ఎడ్‌హెసివ్ టేప్‌తో అతికించబడివుంది రెండు అట్టలూ కలిపి, పుస్తకానికి మూడువైపులా.

ముసలతను తెచ్చిన నాలుగు పుస్తకాల మీద నలుగురి బొమ్మలు వేరువేరు వాళ్ళవి. దాదాపుగా అందరి వయసు ఒకటే. అన్నీ భారతీయులవే.

"ఏది కావాలి?" అడిగాడు ముసలతను త్వరగా ఏ సంగతీ తేల్చమన్నట్లుగా.

కొన్ని క్షణాలు ఆ పుస్తకాల వంక చూసాడు విహారి.

"ఇవి ఎక్కడనుంచి లభ్యమయ్యాయి మీకు!" అడిగాడు విహారి వూరికే అడుగుతున్నట్లుగా.

ఆ ప్రశ్న వినపడనట్లుగా సమాధానం చెప్పకుండా మౌనంగా వుండిపోయాడు ముసలతను.

మళ్ళీ అడిగాడు విహారి అదే ప్రశ్నని, ఈ సారి కావాలని అడుగుతున్నట్లుగా.

"దేనికి నీకు?" ఎదురుప్రశ్న వేసాడు.

"వూరికే."

"చెప్పను అలాంటి ప్రశ్నలకి సమాధానాలు" అన్నాడు కొద్దిగా విసుగ్గా.

విహారి ఏం చెయ్యాలా అని కొన్ని క్షణాలు ఆలోచించాడు. ఓ పుస్తకాని కున్న ఎడ్హెసివ్ టేప్ చింపి గబగబా పేజీలు తిప్పిచూసాడు. అందులో బొమ్మలు, తన దగ్గరున్న పుస్తకంలోని బొమ్మలు వేరు, బొమ్మల్లోని జతలు కూడా వేరు.

"చింపేసావే. దానికి ఏభై ఇవ్వు" అన్నాడు ముసలతను. వెంటనే మిగతా మూడు పుస్తకాలు అందుకున్నాడు.

విహారి జేబులోంచి ఏభై రూపాయలు తీసి అందించాడు అతనికి, ఆ పుస్తకం కోటు జేబులో వేసుకుని.

మిగతా మూడు పుస్తకాలతో చిన్న తలుపు తీసుకుని లోపలికి వెళ్ళాడు ముసలతను. షెల్ఫ్‌లో వాటిని తీసిన స్థానంలో అమర్చి వెనక్కి తిరిగాడు.

అప్పుడే మెయిన్ షాపులోంచి ఆ చిన్నగదిలోకి వున్న తలుపు తెరచుకుంది. లోపలకు వచ్చాడు విహారి.

"ఏమిటిది? లోపలికి ఎందుకు వచ్చావు?" కొద్దిగా తత్తరపడుతూ అడిగాడు ముసలతను విహారిని.

చిన్నగా నవ్వి అన్నాడు విహారి తలుపు మూసి:

"ఇందాక నా ప్రశ్నకి సమాధానం చెప్పలేదు నీవు."

"ఏం ప్రశ్న?"

"ఈ పుస్తకాలు నీ కెలా వచ్చాయి?"

"నీవు పోలీస్ వా?"

ముసలతని కంఠంలో భయం స్పష్టంగా గ్రహించాడు విహారి. ముసలతనికి సమాధానం ఇవ్వకుండా అడిగాడు:

"చెప్పు. ఎక్కడివి నీకీ పుస్తకాలు?"

మౌనంగా వుండిపోయాడు అతను.

విహారి ఓసారి పరిశీలనగా చూసాడు షెల్ఫునిండావున్న అలాంటి బూతు పుస్తకాలవంక. ముసలతని మీదకి చూపు మళ్ళించి అడిగాడు.

"ఎక్కడివి?"

ఒక్క దూకులో ముసలతను, విహారి ప్రక్కనుంచి దూసుకుపోయి, తలుపు తెరచుకుని ముందు షాపులోకి వెళ్ళాడు మెరుపులా. క్షణం ఆలస్యం చెయ్యలేదు విహారి. తనూ ముసలతని వెనకే బయటకి గెంటాడు.

విహారి గడియ తీయడానికి ప్రయత్నిస్తున్న ముసలతన్ని రెండు చేతులతో పట్టుకుని గోడవైపు తోసాడు బలంగా.

"ఎవరు? పోలీస్‌వా నీవు?" లేస్తూ అడిగాడు ముసలతను.

విహారి అతని దగ్గరికి వెళ్ళి బలంగా గోడవైపు త్రోసాడు. గోడకి గుద్దుకుని క్రిందపడ్డాడు ముసలతను. ముసలతను లేవగానే మళ్ళీ గోడకు గుద్దుకునేలా బలంగా త్రోసాడు. మళ్ళీ. మళ్ళీ ఇంకోసారి.

"ఆగు. నన్ను చంపకు. చెప్తాను" అన్నాడు ముసలతను అయిదోసారి లేవకుండానే.

"త్వరగా చెప్పు. నిజం చెప్పు. ఎక్కడివి నీకు?" కర్కశంగా అడిగాడు విహారి.

"ఏజెంట్ తెచ్చిచ్చాడు అమ్మమని."

"ఎవరా ఏజెంట్?"

"చార్మినార్ దగ్గర వుంటాడు."

"పేరు?"

"ఖాదర్."

"ఎంతిస్తాడు నీకు పుస్తకానికి కమీషన్?"

"పదిరూపాయలు రెండమ్మితే."

"ఎన్ని అమ్మావ్ యిప్పటికి?"

"వందలు."

"ఎన్నాళ్ళనుంచీ వ్యాపారం?"

"రెండుసంవత్సరాలనుంచి."

"ఎవరు ఈ పుస్తకాలు తయారుచేసేది?"

"తెలియదు. అమ్మడం వరకే నా బాధ్యత."

"ఖాదర్ మళ్ళీ ఎప్పుడొస్తాడు ఇక్కడికి?"

"వారానికోసారి వచ్చి పుస్తకాల లెక్క చూసుకుని వెళ్తూంటాడు."

"ఆఖరుసారి ఎప్పుడొచ్చాడు?"

"మొన్న."

"మళ్ళీ అయిదారు రోజులదాకా రాడా?"

"వుహు."

"ఖాదర్ ఎడ్రస్ చెప్పు."

"చార్మినార్ దాటి పాలిబండవైపు కెళ్తూంటే కుడివైపు 'ఖాదర్ వాచ్ కంపెనీ' వుంటుంది. అక్కడే వుంటాడు."

"టెలిఫోన్ వుందా అక్కడికి?"

"లేదు."

ఇంకా ఏం అడగాలా అని ఆలోచిస్తూండిపోయాడు కొన్ని క్షణాలు. ఇంక ఆ ముసలతని దగ్గర తనకి వుపయోగపడే సమాచారం ఏమీ దొరకదనే నిశ్చయానికి వచ్చి తలుపువైపు నడిచాడు.

"నీవు పోలీస్ డిపార్టుమెంట్ మనిషివి కావా?" అడిగాడు ముసలతను, విహారిని వెనకనుంచి.

"కాను. నేనడిగిన ప్రశ్నలకి ముందరే సమాధానం చెప్తే నీవు దెబ్బలు తప్పేవి కదా. అంతేకాదు. నీవు చెప్పినదంతా

అబద్ధం అయితే మళ్లీ నీకు ఇంకా ఎక్కువ దెబ్బలు తగులుతాయి నిజం చెప్పేదాకా" అన్నాడు.

బయటికి నడిచాడు విహారి తలుపు గడియతీసి, తలుపు తెరచి. మోటర్ సైకిల్ మీద కూర్చొని స్టార్ట్ చేసి పోనిచ్చాడు చార్మినార్ దగ్గర వున్న పాలిబండ వైపు.

ఆ ముసలతను అరిచి గొడవ చేస్తాడనుకున్నాడు విహారి. చెయ్యలేడు. చేస్తే అతనికే నష్టం. తను అందరికీ ఆ పుస్తకాల రహస్యం చెప్తే పోలీసులు పట్టుకుంటారు, అసభ్యకరమయిన పుస్తకాలు అమ్ముతున్నాడనే నేరం మీద వెంటనే.

## 3

పది నిముషాల్లో ఆగింది విహారి మోటర్ సైకిల్ ఖాదర్ వాచ్ కంపెనీ ముందు. రాత్రి ఎనిమిది అవటంవల్ల అప్పుడే కొట్టు కట్టేయబోతున్నారు.

చాలా పెద్ద దుకాణం అది. విహారి అనుకున్నట్లుగా చిన్న షాప్ కాదు. ఖరీదయిన అద్దాలతో చేసిన షోకేసుల నిండా రకరకాల వాచీలు.

"యస్ ప్లీజ్?" ఇంగ్లీషులో ప్రారంభించాడు ఓ ముప్ఫై అయిదేళ్ళతను విహారిని.

"వేర్ కెన్ ఐ ఫైండ్ మిస్టర్ ఖాదర్?" అడిగాడు విహారి వెంటనే.

"నేనే ఖాదర్?" ఇంగ్లీషులోనే జవాబిచ్చాడు అతను విహారివంక చూస్తూ.

విహారి అతనివంక పరీక్షగా చూసాడు. పక్కా ముస్లింలా వున్నాడు, షేర్వాణీ, పైజామాతో, కుచ్చుటోపీతో,

గడ్డంతో ముఖంలో చిరునవ్వు. వ్యాపారం నేర్పిన చిరునవ్వు.

విహారి ఓసారి దగ్గి అన్నాడు:

"మీరు మర్చెంట్స్ కదా?"

"అవును."

"మీ దగ్గర కొంత సరుకు అవసరంఅయి వచ్చాను."

"అడగండి. ఎన్ని వాచీలు కావాలంటే అన్నీ సప్లై చెయ్యగలను వెంటనే."

"నా వుద్దేశం అదికాదు."

మరేమిటన్నట్లుగా చూసాడు ఖాదర్.

"మీదగ్గర మరో సరుకు కావాలి."

"ఏమిటి?"

"మీరు ప్లెషర్ మర్చెంట్స్ కదా?"

"ఏమిటి మీరనేది?" అడిగాడు ఖాదర్ విహారివంక ఎగాదిగా చూసి.

విహారి వెంటనే తన కోట్ జేబులోంచి, తను 'బుక్ లవర్స్' లోంచి తీసుకువచ్చిన పుస్తకం తీసి, అట్ట తెరచి చూపించి అన్నాడు:

"ఇదీ నేననేది."

మొదటి పేజీలో ముద్రింపబడింది ఇంగ్లీషులో:

"ప్లెషర్ మర్చెంట్స్ వెల్ కం యూ
టు దిస్ సిక్స్టీ సెవెన్త్ సిరీస్ ఆఫ్
న్యూడిటీ, సెక్స్, లవ్, పేషన్ ఎండ్ ప్లెషర్"

కొంచెం క్రిందుగా ముద్రింపబడివుంది చిన్న అక్షరాలతో:

"ఎడిటెడ్ ఎండ్ పబ్లిష్డ్ బై ప్లెషర్ మర్చెంట్స్, ఇండియా."

కనుబొమలు ముడిచి అడిగాడు ఖాదర్:

"నేను స్లెపర్ మర్చెంట్‌ని కాదు."

"కాదని నాకుకూడా తెలుసు. కాని మీకు ఆ పుస్తకాల డిస్ట్రిబ్యూషన్‌తో సంబంధంవుంది." అన్నాడు నవ్వి.

"ఎవరు మీరు? ఏం చేస్తారు?" అడిగాడు ఖాదర్.

"నాపేరు విహారి. ఇండియన్ ఏర్‌లైన్స్‌లో కమాండర్‌ని. ప్రస్తుతం శెలవు మీద వున్నాను నెలరోజులు. పెళ్ళయి వారం దాటింది."

విజిటింగ్ కార్డు జేబులోంచి తీసి అందించి, చెయ్యి చాపుతూ అన్నాడు.

ఖాదర్ విజిటింగ్ కార్డు చదివి, జేబులో వేసుకుని విహారి చెయ్యి అందుకుని అన్నాడు నవ్వి—

"ఐసీ. మీకు స్లెపర్ కావాలి కదా?"

"అవును. అందుకే మీ సహాయంకోరి వచ్చాను."

"ఎవరు చెప్పారు నాపేరు?"

"బొంబేలో ఓ ఫ్రెండ్ చెప్పాడు."

"బొంబేలోనా? ఎవరు?"

"ఏర్‌లైన్స్‌లో పనిచేస్తాడు. పేరు గుర్తులేదు. ఓసారి మాటల్లో ఎప్పుడో మీగురించి చెప్పాడు. కాని మర్చిపోలేదు మీ ఎడ్రస్. గుర్తుండిపోయింది."

"ఎక్కడ మీరుండేది?"

"బంజారాహిల్స్, రోడ్ నెంబర్ సెవెన్."

"మీకు స్లైడ్స్ కావాలా, ఫిలిం కావాలా?"

"ఏమిటి?" అర్థంకాక అడిగాడు విహారి.

"కూర్చోండి. నించునే మాట్లాడుతున్నారు" అన్నాడు ఖాదర్ మర్యాదగా.

ఇద్దరూ కుర్చీల్లో కూర్చున్నారు.

"బ్లూస్లైడ్స్, బ్లూ ఫిల్మ్స్."

అర్థమయింది విహారికి వెంటనే, 'బ్లూ' అనే పదం వినగానే.

"రెండూనూ" అన్నాడు వెంటనే.

"మీదగ్గిర స్లైడ్ ప్రొజెక్టర్, ఫిలిం ప్రొజెక్టర్ వగైరా అన్నీ వున్నాయిగా?"

తన స్నేహితుడింట్లో, బంజారాహిల్స్‌లో, ఓ గదిలో చూసాడు ప్రొజెక్టర్స్ విహారి. వాటి వుపయోగం అర్థమయింది.

"ఉన్నాయి. 16 యం. యం. ప్రొజెక్టర్ వుంది." చెప్పాడు.

"గుడ్. అయితే మరో వారంరోజులదాకా ఫిల్మ్స్ఏమీ లేవు. ఉన్న ఆరింట్లో నాలుగు మంచిధరకి అమ్మేసాను. రెండు స్క్రీనింగ్స్‌కి వెళ్ళాయి. కొత్తసరుకు వస్తేగాని ఏం చెయ్యలేను."

విహారి ఓసారి షాప్‌వంక చూసి అన్నాడు—

"షాప్ మూసేసే వేళయినట్లుందే?"

"అవును."

"మూసేసెయ్యండి అయితే. మనం బయట మాట్లాడుకుందాం."

"బయటెక్కడ? సరాసరి ఇంటికే వెళ్తున్నాను నేను. ఇక్కడే మాట్లాడుకుందాం" అన్నాడు ఖాదర్.

"త్రీ ఏసెస్‌కు వెళదాం. ఏదయినా సిప్ చేస్తూ మాట్లాడుకోవచ్చు. నాకూ్కడా కంపెనీ లేదు డ్రింక్స్ తీసుకోడానికి."

ఖాదర్ కళ్ళు మెరిసాయి 'త్రీ ఏసెస్' పేరు వినగానే.

"అలాగే" వెంటనే ఒప్పుకున్నాడు.

అయిదు నిముషాల్లో బయలుదేరారు ముందు మోటర్ సైకిల్ మీద విహారి, వెనకాల తన హెరాల్డ్ కారులో ఖాదర్. దారిలో మాట్లాడటానికి అవకాశం లేకపోయింది.

'త్రీ ఏసెస్'లో వెహికల్స్ పార్క్ చేసి, బార్ సెక్షన్ లోకి లోపలకి వెళ్ళకుండా, కుడివైపు వున్న ఓపెన్ స్పేస్ లోకి వెళ్ళారు ఇద్దరూ. ఓ మూలగా వున్న టేబిల్ ముందు కూర్చున్నారు; చలిరోజులు కాబట్టి ఎక్కువమంది లేరు బయట.

"మీరు ఇంత ఫ్రీగా వుంటారనుకోలేదు" అన్నాడు విహారి, ఖాదర్ తో.

"ఏ కష్టమర్ తోనయినా నేను ఫ్రీగా వుంటాను."

"ఎవరయినా పోలీసులకి రిపోర్ట్ చేస్తే?"

"చేస్తే ఏమవుతుంది. నా వ్యాపార రహస్యాలన్నీ ఎప్పటికీ రహస్యాలుగానే వుంటాయి. పోలీస్ లు నామీద కేస్ బుక్ చెయ్యలేరు. ఒకవేళ ఏ బ్లూఫిల్మ్ షోలోనో రెయిడ్ జరిగినా నన్ను నేరస్థుడిగా రుజువుపరచలేరు. నా జాగ్రత్తలో నేనుంటా నెప్పుడూ." అని ఆగి అన్నాడు మళ్ళీ:

"అంతేకాదు_పోలీస్ డిపార్ట్ మెంటులోని పెద్దలందరూ నాకు బాగా పరిచయస్థులు. నిజానికి వాళ్ళలో చాలామంది చూసారు బ్లూ ఫిలిం షోస్.

ఖాదర్ వాగుడుకాయని గ్రహించాడు విహారి. ఖాదర్ నుంచి చాలా సమాచారాలు సేకరించవచ్చు,కొంచెం ఓపిక పడితే.

యూనిఫాంలో వున్న బేరర్ వచ్చాడు.

"హాఫ్ బాటిల్ హేవార్డ్స్ విస్కీ, హాఫ్ బాటిల్

ట్రిబుల్ ఎక్స్ రమ్. మటన్ కోఫ్తా, ఆమ్లెట్, చికెన్ మసాలా" చెప్పాడు విహారి.

సర్వర్ వెళ్ళిపోగానే అడిగాడు విహారి ఖాదర్ ని:

"ఇంకేమయినా తెప్పిద్దామా?"

అక్కర్లేదన్నట్లుగా తల వూపాడు ఖాదర్.

పావుగంట తర్వాత వచ్చాయి డ్రింక్స్, సోడాసీసాలు, గ్లాసులతోపాటుగా.

"కాక్ టైల్ చేద్దామని రెండూ విడిగా తెప్పించాను" అన్నాడు విహారి సర్వర్ తో.

సర్వర్ రెండు గ్లాసులలో సగానికి కొంచెం తక్కువగా విస్కీ, రమ్ కలిపిపోసి సోడా పోసాడు.

ఇద్దరూ గ్లాసు లందుకున్నారు సర్వర్ వెళ్ళిపోగానే.

"ఛీర్స్ ఫర్ ది హెల్త్ ఆఫ్ కమాండర్ విహారి" అన్నాడు ఖాదర్.

రెండు గుక్కలు తాగారు ఇద్దరూ.

"ఆ పుస్తకాలలో ముప్ఫయిరెండు పేజీల్లో బొమ్మలు ముద్రించారు. ముప్ఫయిరెండు బొమ్మల్లో అరవైనలుగురు వున్నారు...అందరూ వేరువేరు వ్యక్తులే. ఇలా ప్రతీ పుస్తకంలోకూడా వేరు వేరు వ్యక్తులా లేక వాళ్ళేనా?" అడిగాడు విహారి ఖాదర్ ని, నెమ్మదిగా సంభాషణ ఆ టాపిక్ మీదకి మళ్ళించాలని.

"వేరువేరు వ్యక్తులే." చెప్పాడు ఖాదర్ మరో గుక్క తాగి.

"ఇప్పటిదాకా ఎన్ని పుస్తకాలు వచ్చి వుంటాయి?"

"డెబ్భై పైనే."

"అంటే అయిదువేలమంది వున్నారు ఆ బొమ్మల్లో. అవునా?"

"అవును."

"ఎన్నాళ్ళనుంచి ఈ వ్యాపారం జరుగుతోంది."

"మూడేళ్ళనుంచి."

"ఇలాంటి పుస్తకాలు చాలా చూసాను. నేను చూసినవన్నీ ఇంపోర్టెడ్ వే. జపనీస్, అమెరికన్, ఫ్రెంచి జంటలు ప్రేమోలు వాటిల్లో. కాని మీ దగ్గర చూసినవి అన్నీ ఇండియన్స్ వే."

"అవును. ప్లెపర్ మర్చెంట్స్ పూనుకుని ఇండియన్స్‌ని వుపయోగించి ఆ పుస్తకాలు తయారుచేస్తారు. తొంభై శాతం విదేశాలకు ఎగుమతి అవుతాయి ఆ పుస్తకాలు, ఫిల్మ్సు. ఇండియాలో అమ్మకాలు తక్కువే."

"వాళ్ళకి ఆలోచన ఎలా వచ్చింది?"

"డబ్బు ఇచ్చి వుండచ్చు."

తన గ్లాస్‌లోని ద్రవం పూర్తిచేసి మరి కాస్త వంచుకున్నాడు ఖాదర్ రెండు సీసాలలోంచి. సోడా కలుపుకోకుండా తను కలుపుకున్నదాంట్లో సమాందాకా త్రాగాడు.

"ప్లెపర్ మర్చెంట్ ఎక్కడుంటారు?"

"బొంబేలో."

"బొంబేలో ఎక్కడ?"

త్వరత్వరగా త్రాగడంవల్ల ఖాదర్‌కి నిషా త్వరగా ఎక్కింది. కళ్ళు ఎర్రబడ్డ మొహం చూడగానే అర్థమయింది విహారికి, ఖాదర్‌కి బాగా నిషా ఎక్కిందని.

నిషా ఎక్కితే, నిభాయించుకోలేనంత నిషా ఎక్కితే, ఒకొక్కమనిషి ఒకొక్క విధంగా ప్రవర్తిస్తారు.

కొందరు లేచి నాట్యం చేస్తారు ఎలా అడుగులు పడితే అలా. కొందరు కళ్లు మూసుకుని పడుకుంటారు. కొందరు

ఎదుట వాళ్ళమీద అరచి కేకలు పెట్టి పోట్లాడదామను కుంటారు. కొందరు విపరీతంగా, వాగుడుకాయలాగా, లాంగ్ ప్లే రికార్డ్ లాగా మాట్లాడుతూనే వుంటారు. కొందరు అమ్మాయిలని కోరతారు. కొందరు బూతులు మాట్లాడుతారు. కొందరు తాము రహస్యంగా దాచుకున్న విషయాలు బట్టబయలు చేస్తారు - కొందరు పాడుకుంటారు తమలో తాము.

ఖాదర్ కుర్చీలో కళ్లు మూసుకుని వెనక్కి వాలి ఏదో పాట మొదలెట్టాడు.

కొన్ని నిముషాలు ఓపిక పట్టి మళ్ళీ అడిగాడు విహారి గట్టిగా ఖాదర్‌ని కుదుపుతూ—

"బొంబేలో ఎక్కడ?"

ఇంకా పాడుతూనే వున్నాడు ఖాదర్.

భుజాలు పట్టుకుని గట్టిగా కుదుపుతూ అడిగాడు ఖాదర్ని విహారి మళ్ళీ—

"బొంబేలో ప్లెషర్ మర్చెంట్స్ వుండేది ఎక్కడ?"

సమాధానం చెప్పలేదు ఖాదర్.

మంచినీళ్ళు బలవంతంగా అయిదు గ్లాసులు తాగించాడు విహారి ఖాదర్ చేత.

పావుగంట తర్వాత కొద్దిగా నిషా తగ్గింది ఖాదర్‌కి, కడుపులో లిక్కర్ నీళ్ళతో కలసి డైల్యూట్ అవటంవల్ల.

"ఏమిటి?" అడిగాడు మత్తుగా.

"బొంబేలో ఎక్కడ ప్లెషర్ మర్చెంట్స్ వుండేది?"

"ఏమో!"

"తెలియదా నీకు?"

"వుహు."

"మరి నీకు ఎలా వస్తుంది సరుకు?"

"వ్రాస్తే పంపుతారు."

"ఏ అడ్రసుకు రాస్తావు?"

"నీకు దేనికీ ఇదంతా?"

ఖాదర్ చేత మరి కాస్త రమ్ తాగించాడు విహారి. కాస్సే పాగి అడిగాడు:

"ఏ ఎడ్రసుకి నువు వ్రాసేది?"

"ఎడ్రసు లేదు వాళ్ళకి."

"మరి ఎవరికి వ్రాస్తావు?"

"ఎవరికీ వ్రాయను."

"మరి ఎలా వాళ్ళకి తెలియచేస్తావు? చెప్పు."

మళ్ళీ పాట మొదలెట్టాడు ఖాదర్. సైగల్ పాట.

"నాకు రేపు ఏక్ట్రై బ్లూ ఫిల్మ్సు కావాలి. చెప్పు. ఎలా తెలియచేస్తావు?"

కళ్లు బలవంతంగా తెరిచి చూస్తూ చెప్పాడు ఖాదర్:

"రహస్యం. చెప్పకూడదు బ్రదర్."

"చెప్పు. ఫర్వాలేదు. మనం దోస్తులం. ఇందర టాగు. ఇంకొంచెం."

కాస్సేపాగి ఖాదరే కళ్ళు తెరిచి చెప్పాడు విహారి చెయ్యి పట్టుకుని—

"బొంబేనుంచి వచ్చే టైమ్స్ ఆఫ్ ఇండియాలో,పర్సనల్ కాలమ్‌లో..."

ఎక్కిళ్ళు అడ్డువచ్చాయి ఖాదర్‌కి.

"చెప్పు. పర్సనల్ కాలంలో?" ఖాదర్ చేత మరికాస్త నీళ్ళు త్రాగించి అడిగాడు విహారి.

"ఖాదర్ పేరుమీద వున్న ఇన్సూరెన్సుపాలసీ పోయింది

దాని నంబర్ అని ఇష్టంవచ్చిన నంబరు ఇచ్చి ఎడ్‌వర్‌టయిజ్‌మెంట్ వేయించాలి. రెండో రోజు వస్తుంది సరుకు."

"వాళ్ళకి ఎలా తెలుస్తుంది ఏం కావాలో, ఎన్ని కావాలో?" అడిగాడు విహారి.

"నీ కెందుకివన్నీ?" అడిగాడు ఖాదర్ తేరుకుంటూ.

"ఇంద ఆఖరి డ్రాప్స్. మరి కాస్త తాగు." బలవంతంగా తాగించాడు మళ్ళీ విహారి.

"ఇప్పుడు చెప్పు ఎలా తెలుస్తుంది వాళ్ళకి ఏది ఏదో?"

"పాలసీ దొంగనంబరు మొదటి నంబర్ ఒకటి అయితే పుస్తకాలు, రెండయితే స్లైడ్స్. మూడయితే ఫిలింస్."

"ఎన్ని కావాలో ఎలా తెలిసేది వాళ్ళకి?"

"ఆఖరి రెండు నంబర్లు ఎన్నుంటే అన్ని పంపుతారు."

"మరి వాళ్ళకి డబ్బు ఎలా అందిస్తావు?"

"మధ్యవర్తి ద్వారా."

"ఎక్కడుంటాడు?"

"బాంబే."

"ఎడ్రస్."

మళ్ళీ పాట అందుకున్నాడు, ఈసారి ఇంకా గట్టిగా.

"ఎడ్రస్?" అడిగాడు గట్టిగా.

"84 B."

"రోడ్ పేరు?"

"ఓ. రోడ్. నికోల్ రోడ్."

"84 B. నికోల్ రోడ్, అవునా!"

"అవును."

చిన్నగా నిట్టూర్చాడు విహారి.

"మటన్ కోఫ్తా తినవా?" అడిగాడు ఖాదర్‌ని. ఈ

లోకంలో లేడు ఖాదర్. తన గానమాధుర్యంలో తేలి పోతున్నాడు గొంతు పెద్దదిచేసి.

ఖాదర్ని, బిల్నీ అలాగే, అక్కడే వదిలేసి మోటార్ సైకిల్ వైపు నడిచాడు విహారి.

# 4

విహారి బాంబే చేరుకున్నాడు మర్నాడు సాయంత్రం ఈవినింగ్ ఫ్లైట్లో. ఓ హోటల్లో రూం తీసుకున్నాడు.

భార్యకి చెప్పాడు. 'త్రీఏసెస్' నుంచి సరాసరి బంజారా హిల్స్ వెళ్ళి, మర్నాడు బాంబే వెళ్తున్నానని. నమ్మలేదు విహారి భార్య—జోక్ చేస్తున్నా డనుకుంది.

భార్య ముందే టెలిఫోన్ చేసాడు విహారి ఏర్లైన్స్కి. ఓ పరిచయమున్న అధికారితో మాట్లాడాడు, మర్నాడు ఈవి నింగ్ ఫ్లైట్లో బాంబేకి తనకి ఒక సీట్ కావాలని. వుదయం ఫోన్ చేసి సీట్ నంబర్ కనుక్కోమనీ, తప్పకుండా సీట్ ఇస్తాననీ చెప్పాడు ఆ ఏర్లైన్స్ అధికారి కమాండర్ విహారికి.

"నిజంగా వెళ్తున్నారా?" అడిగింది ఆశ్చర్యంగా.

"అవును. నిజంగానే" చెప్పాడు.

"ఎనికి?" అడిగింది విహారి భార్య.

భార్య కంఠంలో కోపం గుర్తించి, నవ్వి అన్నాడు:

"చిన్న పని వుంది."

"ఏమిటా పని?"

"ఇప్పుడు చెప్పను."

"ఏం? ఎందుకో!"

"చెప్తే వెళ్లనివ్వవు గనక."

"చెప్పకపోయినా వెళ్ళనివ్వను."

"సారీ డియర్. అర్జెంటుగా వెళ్ళాలి."

"మళ్లీ ఎప్పుడు తిరిగి రాక?"

"ఏమో?"

"నన్ను తీసుకు వెళ్ళటం లేదా?"

"లేదు."

"అంత అర్జెంట్ పనా?"

"అవును. తప్పకుండా వెళ్ళాలి."

"మీ యిష్టం."

"నా యిష్టానికి వదిలితే అసలు నాకు నిన్నొదలాలని లేదు. కాని నా యిష్టానికి వ్యతిరేకంగా, తప్పనిసరిగా, వెళ్ళాల్సొస్తోంది."

"నేను కూడా వస్తే ఏం?"

"వద్దు. నీకు మంచిదికాదు."

కొన్ని క్షణాలు భర్త కళ్ళలోకి అనుమానంగా చూస్తూ అడిగింది విహారి భార్య—

"మీరు వెళ్ళేపనిలో ప్రమాదం ఏమయినా వుందా?"

"కొద్దిగా వుండచ్చని నా ఊహ."

"అయితే నాకు చెప్పాలి మీరు. చెప్పితీరాలి. చెప్పకపోతే మిమ్మల్ని వెళ్ళనివ్వను."

యిబ్బందిగా మొహం పెట్టాడు విహారి.

"అవును. అంతే. మీరు చెప్పితీరాలి."

"యిప్పుడే వెళ్ళిపోవటం లేదుగా" అన్నాడు సందర్భం మార్చడానికి.

యిద్దరూ కలసి మౌనంగా భోజనం చేసారు, డైనింగ్ టేబిల్ ముందు కూర్చొని.

మౌనంగా ఆలోచనలలో మునిగిపోయిన భర్తని గమనించి

అతని ఆలోచనలని భంగపరచ దలచుకోలేదు విహారి భార్య.

ఆ రాత్రి ఇద్దరూ చాలా సేపు నిద్రపోలేదు. చిట్టచివరకి అలా ఒకరి కౌగిలిలోనొకరు నిద్రాదేవి ఒడిలోకి వాలి పోయారు తమకి తెలియకుండానే.

మర్నాడు సాయంత్రం శాంతినగర్‌లోని బంధువుల ఇంట్లో దిగబెట్టాడు విహారి తన భార్యని. వెళ్తుంటే కారులో అడిగింది:

"ఇప్పుడయినా చెప్పరా అసలు కారణం?"

సిగరెట్ వెలిగించి అన్నాడు విహారి.

"నీనుంచి నాకు దాచే రహస్యాలేమీ లేవు. తప్పకుండా చెప్తాను."

కారణం చెప్పాడు విహారి.

* * *

విహారి బొంబేలో తనుండే హోటల్ నుంచి టాక్సీలో నికోల్ రోడ్‌కి వెళ్ళాడు. విహారిని ఆశ్చర్యపరచింది అక్కడతను కనుగొన్న సంగతి.

నికోల్ రోడ్‌లో 84B నంబర్ లేదు. 84 మాత్రమే వుంది. ఆ పెద్ద భవంతిలో ఓ కంపెనీ ఆఫీస్ వుంది. ఖాదర్ చెప్పిన వ్యక్తి ఎవరూ ఆ ప్రాంతంలో ఎక్కడా లేడు.

హోటల్‌కి వచ్చాడు తిరిగి. పక్కమీద పడుకుని సిగరెట్ తాగుతూ ఆలోచిస్తూండిపోయాడు.

ఖాదర్ తననుకున్నంత తెలివితక్కువ వాడుకాడు. అంత తాగిన మత్తులోకూడా నిజం చెప్పలేదు. పూర్తిగా అవుట్ అవలేదు. తను రహస్యంగా వుంచదలచుకున్న సంగతులని, తప్పతాగించి బయటకి తను లాగాలనుకుంటున్న సంగతి

గ్రహించి, తెలివిగా తప్పు సమాచారం ఇచ్చి తిప్పించు కున్నాడు ఖాదర్.

ఖాదర్ చెప్పిందంతా నిజమేనన్న భ్రమలో పడ్డాడుతను. అసలు అంత మత్తులో అబద్ధం చెప్తాడని ఎప్పుడూ అనుకో లేదు తను.

మళ్ళీ వెనక్కి తిరిగి వెళ్ళి ఖాదర్ చేత నిజం కక్కించ వచ్చు. కాని మళ్ళీ వెనక్కి తిరిగి వెళ్ళదలచుకో లేదు విహారి. దాదాపు అరగంట దాకా సిగిరెట్స్ తాగుతూ, ఆలోచిస్తూ పడుకునే వున్నాడు అలాగే.

అరగంట తర్వాత ఓ నిర్ణయానికి వచ్చాడు. బాంబేలో కూడా బ్లూ ఫిలిం షోస్ మొదలయినవి వుంటాయి. ఇటునుంచి వరుక్కిరావాలి. అందులో హైద్రాబాద్ మీదట బాంబే అన్ని విషయాల్లో ముందంజ వేసిన నగరం. ఇక్కడ అలాంటి "బ్లూ వరల్డ్" పరిమితి, ఆదరణ ఎక్కువ.

తన స్నేహితుడు గుర్తుకు వచ్చాడు విహారికి. రెండేళ్ళ క్రితం, తను ఇంకా కెప్టెన్ గా వున్నప్పుడే, కమాండర్ గా వుండే ఒక స్నేహితుడు, వైకౌంట్ ని లక్నో టు ఢిల్లీ నడిపే టప్పుడు ఏదో విషయంమీద చెప్పాడు, బాంబేలో నాలు గయిదుసార్లు తను యీ ఫిలింస్ చూసానని.

విహారి హోటల్ గదిలోంచి ఏర్ లైన్స్ కి ఫోన్ చేసి, తన పేరు చెప్పి, తన స్నేహితుని వివరాలు-ఎక్కడ వున్నదీ, ఎలా అతనిని కలుసుకునేదీ - అడిగాడు.

అదృష్టం విహారి పక్షం వుంది. అతను ఆరోజే ఢిల్లీ, బాంబే ఫ్లైట్ డ్యూటీమీదవచ్చాడు. క్లార్క్స్ హోటల్ లో వున్నాడు. మర్నాడు వెళ్ళిపోతాడు మళ్ళీ ఢిల్లీ, నెక్స్ట్ ఫ్లైట్ లో.

విహారి క్లార్క్స్ హోటల్‌కి ఫోన్ చేశాడు.

మరోసారి అదృష్టం విహారిపక్షం వుంది. హోటల్‌లోనే వున్నాడు విహారి స్నేహితుడు. గుర్తుపట్టి అడిగాడు—

"కంగ్రాచ్యులేషన్స్. మీ శుభలేఖ అందింది గాని రాలేకపోయాను. హనీమూన్ ఇక్కడా!"

"అవును. కాదు."

"అదేం?"

"అదంతే. మీ సహాయం ఒకటి కావాల్సివచ్చింది."

"తప్పకుండా. ఏమిటది?"

"చిన్నదేలే. ఒకసారి, రెండేళ్ళ క్రితం అనుకుంటాను, గుర్తుందా 'బ్లూ ఫిలింస్' గురించి చెప్పారు?"

చిన్ననవ్వు వినిపించింది.

"అవును. గుర్తుంది."

"ఇంకా మీకు కాంటాక్ట్ వుందా వాళ్ళతో."

"వుంది. చచ్చేదాకా, డబ్బుందేదాకా వుంటుంది."

"నాకు చూడాలనివుంది."

"అయితే కనుక్కుని చెప్తాను. ఎక్కడ మీరువుండేది?"

"ఆ సినిమాలమీద నాకు అట్టే ఇంట్రెస్ట్ లేదు. అవి తీసే వాళ్ళమీద ఇంట్రెస్ట్. వాళ్ళని కలుసుకోవాలి."

కొన్ని క్షణాల మౌనం తర్వాత ప్రశ్న వినిపించింది.

"ఏర్-ఇండియాకి ట్రాన్స్‌ఫర్ అయారా?"

"లేదు. దేనికి?"

"యిండియన్ ఏర్‌లైన్స్ మనదేశంలోని ఏర్ సర్వీసెస్ మాత్రమే నిర్వహిస్తుంది. ఏర్-యిండియా యింటర్నేషనల్ సర్వీసెస్ నిర్వహిస్తుంది. అందుకని అడిగాను."

"అయితే?"

"ఇతర దేశాలకు ఆ సినిమాలు స్మగుల్డ్ చేసే వుద్దేశం వుందేమోనని."

"అంత స్వార్థం లేదు."

"ఎక్కడ వున్నారు మీరు?"

చెప్పాడు విహారి తను వున్న హోటల్ పేరు, టెలిఫోన్ నెంబర్.

"గుడ్. పావుగంటలో ఫోన్ చేస్తాను."

"ఏమని?"

"ఇవాళ సాయంత్రం షోకి ఏదయినా సీట్ ఖాళీగా వుంటే మీకు బుక్ చెయ్యమని. అక్కడ బహుశా మీకు కావాల్సిన సమాచారం దొరకచ్చు."

"ఓకె. థాంక్స్ బాస్."

"యు ఆర్ వెల్కం."

టెలిఫోన్ పెట్టేసి చిన్నగా నిట్టూర్చాడు విహారి. ఇక బాదరేషన్ వదిలింది. అసలు ఆ బ్లూ ఫిలిం తాలూకు మనుషులని తేలికగా పట్టుకోవచ్చు క్రమంగా ఏ ఒక్కరికి దగ్గరయినా. ఏ ఒక్కరితో పరిచయం లేకపోయినా ఎలా ముందుకు సాగాలో అర్థమయేదికాదు.

అరగంట తర్వాత ఫోన్ మ్రోగింది. ఆత్రంగా రిసీవర్ అందుకుని అన్నాడు విహారి:

"హలో ఫ్రెండ్. ఏమయింది?"

ముచ్చటగా మూడోసారికూడా అదృష్టం విహారి పక్షమే వుంది.

"ఒకే ఒక సీట్ ఖాళీగా వుందిట. రాత్రి ఎనిమిదిన్నర నుంచి గంటన్నరసేపు. పదిదాకా వుంది షో."

"థాంక్స్. ఎక్కడ?"

"నిప్పన్ సీ రోడ్‌లో. ఎడ్రసు చెప్తాను వ్రాసుకోండి."

తన బాల్ పెన్‌తో ఎడ్రసు వ్రాసుకున్నాడు విహారి.

"అక్కడా?" అడిగాడు.

"అక్కడ కాదు. ఎనిమిదింపావుకి అక్కడికి వెళితే ఎక్కడ షో వుందీ చెప్తారు."

"ఎందుకలా? ఇప్పుడే చెప్పొచ్చుగా."

"ముందే షో ఎక్కడుందో తెలిసిపోతే వాళ్ళకి రక్షణ వుండదు. పోలీస్‌లు రెయిడ్ చేయచ్చు, ఎవరయినా సమాచారం అందిస్తే. అందుకని ఈ ఏర్పాటు మామూలే."

"సెక్యూరిటీ మెషర్ అన్నమాట."

"అవును. సెక్యూరిటీ మెషర్."

"ఇంకా?"

"సీట్ ఖరీదు వందరూపాయలు. ఆ ఎడ్రసులో ఇవ్వాలి మీ పేరు చెప్పి. వాళ్ళే తీసుకువెళ్తారు ఆడిటోరియంకి వెంటనే."

"వందరూపాయలా?"

"అవును. అది మామూలు రేటు. అసలు అలాంటి అద్భుతమయిన సినిమా చూడటమే అరుదు ఎవరు పడితే వాళ్ళు. అంతే కాదు. వెయ్యి ఇచ్చినా బయటవాళ్ళని రానివ్వరు. వాళ్ళ కస్టమర్ నమ్మకస్థుడని ఎవర్నయినా పరిచయం చేస్తే రానిస్తారు. మీ అంతట మీరు వెడితే ప్రవేశం దొరకదు."

"థాంక్స్ ఎనీ వే. రాత్రికెళతాను. రేపు కలుస్తాను."

"ఒక్కరే వెళ్తున్నారా? మీ భార్య??"

"నేను ఒంటరిగా వుంటున్నాను."

"అదేం?"

"అదంతే కొంతకాలం."

"అయితే జంట దొరకచ్చు అక్కడ."

ఫోన్ పెట్టేసాడు విహారి. చేతిగడియారం వంక చూసు కున్నాడు. ఇంకా ఎనిమిది గంటలపైనే టైం వుంది. రూం సర్వీసెస్‌కి ఫోన్ చేసి లంచ్ పంపమని చెప్పాడు.

## 5

నిప్పన్ సీరోడ్ బొంబేలోని బిజీ రోడ్లలో ఒకటి. ఎక్కువగా ధనవంతులే వుండగలుగుతారు అక్కడ.

తన మిత్రుడు టెలిఫోన్‌లో చెప్పిన ఎడ్రసుకు టాక్సీలో వెళ్ళాడు విహారి. అదో పెద్ద బంగళా. చాలా ఆధునాతన మయిన బంగళా. అసలక్కడ అలాంటి వ్యాపారం జరగ చ్చని ఎవరూ వూహించలేరు.

"క్యా హోనా?" అడిగాడు గూర్ఖా విహారిని. ఆ బంగళా యింటి తలుపు ముందునుంచుని వున్నాడు.

ఏం చెప్పాలో, ఎలా చెప్పాలో తెలియలేదు విహారికి. విహారి పెదవులు విప్పకుండానే లోపలనుంచి ఒక ముసలతను బయటికి వచ్చి విహారివంక చూసి అడిగాడు.

"యస్ ప్లీజ్?"

"నా పేరు విహారి. నా మిత్రుడు నన్ను యిక్కడికి డైరెక్ట్ చేసారు" చెప్పాడు ఆ ముసలతనితో.

"అతని పేరు?"

చెప్పాడు విహారి.

"ఓహో ప్లెషర్ మర్చంట్స్ కోసం వచ్చారా?"

"అవును" అన్నాడు విహారి విప్పారిన మొహంతో.

"లోపలకి రండి."

అతని వెనకే లోపలికి వెళ్ళాడు విహారి. జేబులోంచి వంద రూపాయల నోటుతీసి అందించాడు అతనికి.

"బయట మినీ బస్ ఆగివుంది. దాంట్లో కూర్చోండి" చెప్పాడు ముసలతను నిర్లక్ష్యంగా డబ్బు జేబులో దోపుకుని.

"ఎక్కడ షో?" అడిగాడు.

"హేంగింగ్ గార్డెన్స్ వైపు. వెళ్ళి కూర్చోండి."

బయట కాంపౌండులో ఆగివున్న మినీబస్‌లో కూర్చున్నాడు విహారి. అప్పటికే బస్ దాదాపుగా పూర్తిగా నిండిపోయింది. విహారి వాళ్ళవంక పరీక్షగా చూసాడు.

పదిహేనుమంది దాకా వున్నారు. అందులో మూడు జంటలు ముసలివాళ్ళు. ఏభై పైనే వుంటాయి. మిగతావాళ్ళలో యిద్దరు మధ్య వయస్కులు. మిగతావాళ్ళు యిరవైలోపు. వాళ్ళ దుస్తులని బట్టి, ఖరీదయిన సెంట్ వాసనని బట్టి వాళ్ళంతా ధనిక వర్గానికి చెందినవాళ్ళని తెలుస్తోంది.

పలకరింపుగా నవ్వుతున్నారు యిద్దరు ముగ్గురు. అంతే. ఒకరితో మరొకరు ఎవరూ మాట్లాడుకోవటంలేదు. నిశ్శబ్దంగా కూర్చునున్నారు ట్రిటీపర్స్లాగా.

అయిదు నిముషాల్లో కదిలింది మినీ.

హేంగింగ్ గార్డెన్స్‌వైపు చుట్టూ తిరిగివెళ్ళింది. కావాలని ఓ పదిహేను మైళ్ళు ఎక్కువదూరం పోనిచ్చాడు డ్రయివర్ చుట్టూ తిప్పి. బహుశ, తమని ఎవరూ తమ రహస్య స్థలం కనుక్కోడానికి వెంబడించటం లేదనే సంగతి నిర్ధారణ చేసుకునేందుకు అనుకున్నాడు విహారి.

ఓ పెద్ద యింటిముందు ఆగింది. ఆవరణలోకి రాగానే ఆ యింటి గూర్ఖా వెంటనే గేటు తలుపువేసి లోపల తాళం పెట్టడం గమనించాడు విహారి.

ఒకరివెంట మరొకరు నిశ్శబ్దంగా లోపలకి నడిచారు. ఒక

తను ఎదురొచ్చి తీసుకెళ్ళాడు అందరినీ లోపలికి. ఆ పెద్ద యింట్లో ఓ చిన్నగదిలోకి తీసుకెళ్ళాడు.

ఏర్ కండిషన్డ్ చేయబడ్డ ఆ గదివంక పరీక్షగా చూసాడు విహారి. వరుసగా ఓ పాతికమంది కూర్చునేందుకు వీలుగల సోఫాలు వేయబడివున్నాయి. గదిలోపైన వ్రేలాడుతున్నాయి ఎలక్ట్రిక్ బల్బులువున్న గాజుషేడ్స్.

సోఫాలో కూర్చుంటే ఎదురుగా తెల్లనిగోడ _ గోడకి తెలుపురంగు ఆరడుగులు వెడల్పు, మూడడుగులు పొడవు వున్నంత మేరమాత్రమే వేయబడింది. మిగతాదంతా నల్ల రంగు.

స్క్రీన్ అది.

సోఫాల వెనక సినిమాథియేటర్లోలాగా రెండుమూడు కంతలున్నాయి గోడలోంచి. వెనక ప్రొజెక్టర్ వుందనుకు న్నాడు విహారి. ఆ యింట్లో ఓ చిన్నసైజు సినిమాథియేటర్ అది.

అందరూ సోఫాల్లో సర్దుకున్నారు. జంటలుగా, విడిగా, ఎలావస్తే అలా.

ఒక పదహారేళ్ల అమ్మాయి నిర్భయంగావచ్చి విహారి పక్కన సోఫాలో కూర్చొని అడిగింది:

"డు యు మైండ్?"

"నో" తల విదిలించాడు విహారి.

"థాంక్స్."

"యిదివరకెప్పుడయినా చూసావా నీవు యివి!" అడి గాడు విహారి ఆ పిల్లని నెమ్మదిగా.

తలవూపి అడిగింది_

"మీరు చూడలేదా?"

"లేదు. యిండియన్సా, ఫారినర్సా దీంట్లో?"

"రెండురకాలు. కాని ఈసారిమాత్రం స్లెషర్ మర్చెంట్స్ ప్రొడక్షనే - అన్నీ. అంటే యిండియన్సే పార్టిసిపెంట్స్ అంతా."

ఏక్టర్స్ బదులు పార్టిసిపెంట్స్ అన్నమాట వాడిందని గమనించాడు విహారి.

"మీరేం చేస్తారు?" అడిగింది.

"ఎర్ లైన్స్ కమాండర్. అంటే పైలట్" చెప్పాడు.

"గ్లాడ్. నేను కాన్వెంట్‌లో చదువుతున్నాను. మా నాన్న...ఓ పారిశ్రామిక వేత్త. నో డీటైల్స్. ఓ కె. మొదటి సారి అంటున్నారు కాబట్టి చెప్తున్నాను. సినిమా చూస్తున్నంత సేపు సరదాగా వుందాం. తర్వాత గుడ్ బై."

"అంటే."

"అంటే అంతే."

"ఎలా అలవాటయ్యాయి ఈ సినిమాలు?"

"మా నాన్నగారు మా ఇంట్లో ఓసారి రహస్యంగా వేసి చూసుకుంటూంటే గ్రహించాను. స్నేహితులకి పార్టీ ఇచ్చినప్పుడు చూపిస్తారు. క్రమంగా ఇక్కడికి మార్గం తెలుసుకున్నాను."

"మీ ఇంట్లో ప్రొజెక్టర్ వుందా?"

"లేదు. డబ్బు కడితే అంతా వాళ్లే ఏర్పాటు చేస్తారు. గంటకి నాలుగైదు వేలదాకా ఇవ్వాలనుకుంటాను. ఒక్క మా ఇంట్లోనే కాదు, చాలా ఇళ్ళలో ఇది మామూలే."

ఆశ్చర్యం వేసింది విహారికి.

"నా స్నేహితురాలి పెళ్ళి అయింది ఈ మధ్య. ఏం చేసారో తెలుసా ఆమె తండ్రి! ఫస్ట్‌నైట్ ముందు, ఇద్దరూ

కలవబోయే ముందు వాళ్ళకోసం స్పెషల్ గా షో వేయించి వాళ్ళిద్దరికీ చూపించారు. ఈజ్ ఇట్ నాట్ ఎ స్ప్లెండిడ్ ఇండియా?"

తెల్లబోయాడు విహారి. ఇందులో చూసి నేర్చుకోవాల్సింది ఏముంది? మనిషి మనస్తత్వంతో, పుట్టుకతో, సహజత్వంతో వచ్చే విజ్ఞానమే ఇది. ఇందులో ఇంత హంగామా దేనికి? ఇంత డబ్బు ఖర్చు, ఇంత రహస్యం దేనికి?

## 6

లైట్లు ఆరిపోయాయి. చీకటి గదంతా. ప్రొజెక్టర్ లోంచి స్లైడ్స్ పడసాగాయి ఎదురుగా స్క్రీన్ మీద. మొదటి స్లైడ్ చిన్న ఆహ్వానం మాత్రమే.

"ది ప్లెషర్ మర్చెంట్స్ వెల్ కం ది ప్లెషర్ సీకర్స్. హోప్ యు విల్ ఎంజాయ్ యువర్ సెల్వ్స్."

తర్వాత వివిధరకాల స్లైడ్స్.

మొగవాళ్ళవి, ఆడవాళ్ళవి. విడిగా, కలసి. ఇద్దరు మొగవాళ్లు కలసి. ఇద్దరు ఆడవాళ్ళు కలసి. ఆడ మొగ కలసి. ముందర దుస్తులతో, తర్వాత దుస్తులు లేకుండా నగ్నంగా.

అనేక విధాలుగా, అనేక పద్ధతులలో. కొన్ని స్లైడ్స్ కొన్ని భాగాలు మాత్రమే స్ఫుటంగా చూపించాయి. ఒక దాని వెనక మరొకటి దాదాపు ఏభై స్లైడ్స్ దాకా మారాయి అరనిమిషం తర్వాత ఒకదాని తర్వాత మరొకటిగా.

విహారి తలతిరిగిపోయినట్లయింది. విపరీతమయిన అసహ్యం, జుగుప్స కలిగాయి అతనిలో. లోకంలోని నీచత్వం అంతా కన్నులముందు కట్టినట్లయింది. దేముడు సృష్టికోసం, మాన

వాళ్ళకోసం ఏర్పరచిన స్త్రీ పురుష భేదాలు పవిత్రంగా, దేముడు వుద్దేశించిన రీతిలో వుపయోగించకుండా వివిధ రకాలుగా, మనుష్యులుసృష్టించుకొన్న 'సబ్‌స్టిట్యూట్స్'తో.

విలనీ, ప్రెచురస్, అబ్సినిటీ, సేవేజియస్, షేమ్‌ఫుల్. షీర్ మేడ్‌నెస్, బ్రూటల్.

విహారి మెదడులో ఒకొక్క బొమ్మ చూస్తూంటే రియాక్షన్ కలిగింది.

ఆఖరి స్లైడ్ మీద వీడ్కోలు.

"వెల్ ప్లెషర్ సీకర్స్, హోప్ యు ఎన్‌జాయిడ్ జెస్ట్. హోప్ టు మీట్ యు ఎగైన్. యువర్ ప్లెషర్ మర్చెంట్స్ సే గుడ్‌బై టు యు ...."

"బావుళ్ళేదా?" అడిగింది విహారిని ప్రక్కన కూర్చున్న అమ్మాయి, కొద్దిగా అనుకుని.

సమాధానం చెప్పలేదు విహారి. సిగరెట్ వెలిగించాలనుకున్నాడు. కాని ఎవరూ సిగరెట్ త్రాగకపోవడంవల్ల ఆ ప్రయత్నం విరమించుకున్నాడు.

"నచ్చలేదా?" అడిగింది ఆ పదహారేళ్ళ పిల్ల మళ్ళీ విహారిని.

"ఓ ఇంగ్లీష్ సూక్తి గుర్తుకొస్తోంది" చెప్పాడు.

"ఏమిటి?"

"గాడ్ క్రియేటెడ్ విమెన్, బికాస్ హి కాన్ట్ బి ఎవ్విరివేర్."

"అయితే."

"ఇందాక చూసిన పర్వర్టెడ్ సెక్స్ అంతా తలచుకుంటేనే రోతగా వుంది."

"అరిస్టిక్‌గా వుంది. రోత దేనికి?"

"పశువులుకూడా ప్రవర్తించని విధంగా మనుష్యులు ప్రవర్తించగలరన్న విషయం, వాళ్ళకి ఇంత తుచ్ఛమయిన కోరికలు వుంటాయని నేనెన్నడూ అనుకోలేదు." చెప్పాడు.

విహారిని ఆ చీకట్లోనే పెదవులమీద ముద్దు పెట్టుకుని చేతులని తన గుండెల మీదకి వేసుకుంది. చటుక్కున తన చేతులని లాక్కున్నాడు విహారి యాద్రచ్ఛికంగా, తన వేళ్ళకి తగిలిన మధురమయిన మెత్తదనాన్ని కావాలనుకున్నా.

"సారీ. ఇంకా గంట టైం వుంది" అన్నది మెల్లిగా.

సినిమా మొదలయింది స్క్రీన్ మీద. ప్రతీ సినిమాకి ముందు సెన్సార్ సర్టిఫికేట్, దానిమీద సినిమా పేరు, సినిమా రీళ్లు మొదలయినవి చదవడానికి అలవాటుపడ్డ విహారికి సర్టిఫికేట్ లేకపోవడం లోపంగా తోచింది.

ఆ సర్టిఫికేట్ బదులు మరొకటి వుంది.

"ది ప్లెషర్ మర్చెంట్స్ ప్రెజెంట్ ఫర్ యువర్ ప్లెషర్
"ది స్కూల్ గర్ల్" షాట్ ఇన్ '71
లెంగ్త్ 1800 ఫీట్.
కేస్ట్. అవర్ యూనిట్.
సినిమా మొదలయింది.

అదో కాన్వెంట్ స్కూల్. ఆ స్కూల్లో ఓ క్లాస్ రూమ్. పద్దెనిమిదేళ్ళ యువతి టీచర్. పాఠం చెప్తాంటే రాసుకుంటున్నారు.

షాట్ మారింది. బయట, ఆరుబయట వరసగా నిల్చునున్నారు స్కూల్ పిల్లలు.

ఎత్తులవారీగా వరసగా నిలబడివున్నారు దాదాపు ఓ నలభైమంది, నీలంరంగు కాన్వెంట్ డ్రస్లో. టీచర్

ముందు డ్రిల్ ఎలా చెయ్యాలో చెప్పి, చేసి చూపించింది.

టీచర్ ఒన్, టూ, త్రీ చెప్తూంటే డ్రిల్ చేస్తూన్నారు అంతా వరసగా. అందరూ పదమూడు, పధ్నాలుగేళ్ళ వారే. చేతులు, కాళ్ళు కదలిస్తూ డ్రిల్ చేస్తున్నారు.

టీచర్ అందరివంకా చూస్తోంది. క్రమంగా టీచర్ కళ్ళలోని మామూలు చూపు పోయి ఏదో వింత భావం, కొత్తభావం, అనిర్వచనీయమైన భావం కనిపించింది.

అందరినీ పరీక్షగా చూసి ఓ అమ్మాయిని పిలిచింది దగ్గరకి రమ్మని, ఆ పిల్ల కొద్దిగా భయపడుతూవచ్చింది, తనెక్కడయినా తప్పు చేసానేమోననే భయంతో.

టీచర్ కొన్ని క్షణాలు ఆ పిల్ల తొడుక్కున్న దుస్తుల వంక, ఆ దుస్తులు బిగుతుగా వుండటంవల్ల ఆ పిల్ల వంటిలోనే కనబడుతున్న వంపులవంక, ఆ పిల్ల లేత మొహంవంక చూసింది. వయసుకి మించిన వంపులున్నాయి ఆ పిల్లలో.

"తప్పు చేసానా టీచర్?" అడిగింది భయంగా ఆ పిల్ల.

"అవును." ఆ పిల్ల భుజంమీదనుంచి, గుండెల మీద నుంచి, నడుందాకా తన చెయ్యి వేసి రాసి అన్నది టీచర్.

"క్లాస్ అవగానే హాస్టల్ కి వెళ్ళిపోతావా?".

"అవును టీచర్."

"వద్దు. నా క్వార్టర్స్‌కి రా ఓసారి."

"సరే టీచర్."

"వెళ్ళు."

బుగ్గలు పుణికింది టీచర్ ఆ పిల్లని...ఆ పిల్ల వెళ్ళి తన చోటులో నుంచుని డ్రిల్ చేస్తోంది.

టీచర్ కళ్ళతో చూసింది. మనసులో వూహించుకుంది ప్రేక్షకులకి అర్థమయేలా. ఆ వూహ చూపించాడు కెమెరా మెన్.

డ్రిల్ చేస్తున్న అందరినీ నగ్నంగా వూహించుకుని చూస్తోంది టీచర్. వరసగా అందరూ నగ్నంగా నిలబడి వున్నారు. ఆ తర్వాత టీచర్ చూపులు తను ఇందాక పిలచిన పిల్లమీద ఆగాయి.

ఆ పిల్ల శరీరం మొత్తం తిరిగి ఓ చోట ఆగిపోయినట్లుగా కెమెరా ఆ పిల్ల శరీరాన్ని చూపించి ఓ చోట నిశ్చలంగా వుండిపోయింది, నగ్నతని చూపిస్తూ.

విహారికి ఏమిటోగా వుంది అంతా కొత్తగా.

తర్వాతి సీన్ టీచర్ గదిముందు.

ఆ పిల్ల కొద్దిగా భయపడుతూ టీచర్ తలుపు తట్టింది. ఒకటి రెండుసార్లు తట్టాక "కమిన్" అన్న టీచర్ కంఠం వినపడింది.

ఆ పిల్ల తలుపు తోసుకుని లోపలికి వెళ్ళి, చటుక్కున బయటికి వచ్చి నిలబడింది, మళ్ళీ తలుపు మూసేసి. ఆ పాప మొహంలో సిగ్గు తొంగిచూస్తోంది ఇప్పుడు.

"కమిన్" అధికారయుక్తంగా, గట్టిగా వినిపించింది టీచర్ కంఠం.

ఆ పిల్ల లోపలకి వెళ్ళింది తలుపు తెరచుకుని. ఆ పిల్ల వెంటే కెమెరా లోపలికి వెళ్ళి టీచర్ మీద ఆగింది కాస్సేపు నిశ్చలంగా.

ఒంటిమీద కేవలం ఓ చిన్న తువ్వాల వుంది. వున్నా లేనట్లే ఆ వుల్లిపొర తువ్వాల.

"యస్ టీచర్."

నేలవంక చూస్తూ అడిగింది ఆ పిల్ల తలెత్తి టీచర్ వంక చూడలేక.

"డ్రిల్ సరిగ్గా చెయ్యకపోతే ఎలా?"

వంచిన తల ఎత్తలేదు ఆ పిల్ల.

"దగ్గరకురా. అక్కడే నిలబడ్డావే?"

కదిలింది ఆ పిల్ల బిడియంతో కూడిన భయంతో.

ఆ పిల్ల కాన్వెంట్ డ్రస్ గుండీలు విప్పుతీస్తూంటే అడిగింది భయంగా—

"ఇదేమిటి టీచర్?"

"ఫ్రీగా వుంటేకాని డ్రిల్ నేర్చుకోవటం కష్టం."

"ఇంకవద్దు టీచర్."

"నో. పెటీకోట్ కూడా తీసేయ్."

"టీచర్."

ఆ తర్వాత కప్పని తింటున్న పాము, మేకని తరుముతున్న పులి, లేడిమీదకి గురిపెట్టిన తుపాకీ చాలా గుర్తుకు వచ్చాయి విహారికి.

సెక్స్.

కళ్ళముందు కదిలేదంతా సెక్స్.

షీర్ సెక్స్.

పర్‌పర్టెడ్ సెక్స్.

షీర్, షేమ్‌లెస్ పర్‌పర్టెడ్ సెక్స్.

ఆ పిల్ల దీనంగా వద్దని బ్రతిమాలుతూంటే టీచర్ వూరుకోలేదు జాలిపడి. ఆ పిల్లని అదుముకుంటోంది తనకి గట్టిగా.

విహారి కళ్ళుమూసుకున్నాడు. నీళ్ళు కారుతున్నాయి కళ్లలోంచి విహారికి. తనది కరకు హృదయం అనుకునే కమాండర్ విహారి కళ్ళలోంచి నీళ్ళు కారుతున్నాయి, ఆ దృశ్యం చూడటంవల్ల కలిగిన రంపపుకోతవల్ల.

"ఏడుస్తున్నావా?" విహారి ప్రక్కన కూర్చునున్న పిల్ల

ముద్దుపెట్టుకుంటూ అడిగింది విహారిని, పెదాలకి తడి, నాలికకి అతడి కన్నీళ్ళరుచి తగలగానే.

కళ్ళు తెరిచాడు చాలా సేపటి తర్వాత.

దృశ్యం మారింది ఈసారి. ఇద్దరు ఆడా మగా మంచం మీద పడుకుని వున్నారు. మంచం క్రిందనుంచి కెమేరా వుంచి తీయబడింది. మంచంమీద నవారు బదులు పెద్ద గాజుపలక వుంది, స్పష్టంగా అంతా కనపడేలా.

గట్టిగా కళ్ళుమూసుకున్నాడు విహారి.
పదయింది రాత్రి మొత్తం పూర్తయ్యేసరికి.

లైట్లు వెలిగాయి సినిమా అయిపోయిన అయిదు నిమిషాల తర్వాత. అంతా లేచారు సోఫాల్లోంచి, వందరూపాయల తృప్తి మొహంనిండా అలుముకోగా.

"థాంక్స్ యూ పైలట్. సీయూ."

ఏం జరగనట్లే వెళ్ళిపోయింది చాలా మామూలుగా విహారి ప్రక్కన కూర్చున్న పదహారేళ్ళ పిల్ల.

అలాగే నించుండిపోయాడు విహారి జేబులో చేతులతో. అంతవరకు ఎప్పుడూ అనుభవించని విచారం ఆక్రమించింది విహారి మనసంతా.

ఖాళీగా వున్న ఆ గదివంక చూసాడు. సోఫాలవంక చూసాడు. గోడమీద తెల్లరంగు పూయబడ్డ స్క్రీన్‌వంక చూసాడు.

అంతా ఖాళీ.

జేబులోంచి సిగరెట్ పాకెట్ తీసి, సిగరెట్ వెలిగించి, జేబురుమాలుతో తనకి ఆ ఏర్‌కండిషన్డ్ గదిలోనే పట్టిన చమటని తుడుచుకుని బయటికి నడిచాడు విహారి.

మినీబస్‌లో ఎక్కారు అంతా.

"మీరు రారా?" అడిగాడు డ్రయివర్ నడిచివెళ్తున్న విహారిని.

బయటికి నడుస్తూనే రానన్నట్లుగా తలవూపాడు విహారి, జేబులోంచి చేతులు తియ్యకుండా, పెదవి కదపకుండా.

బస్ బయటికి వెళ్ళిపోయింది విహారి ప్రక్కనుంచే. వెళ్తూంటే చూసాడు ఆ కాన్వెంట్‌లో చదివే పిల్లవంక. చెయ్యివూపింది నవ్వుతూ.

ప్చ్!

ఎంత చిన్నపిల్ల!

ఎంత అమాయకమయిన మొహం!!

ఎంత అమాయకమయిన నవ్వు!!!

ఇంత చిన్నవయసులోనే ఎంత సాహసం? చాలా మామూలుగా, ఏమీ తప్పు కాదన్నట్లుగా, మామూలుగా వుంది.

కాన్వెంట్‌లో తనతో చదివే మరో పిల్లనో, తనకు నచ్చిన మగవాణ్ణో చూస్తే వూరుకోలేదు.మనసు వూరుకోదు. కోరిక వూరుకోనివ్వదు. అసలు మనసు పడకూడదు. కోరిక పుట్టకూడదు. అలా జరిగితే కాంక్ష తీరేదాకా ప్రయత్నం చెయ్యాలనిపిస్తుంది.

ఆ ప్రయత్నంలో ఏదో ఒకరోజు నాశనమవక తప్పదు ఏదో ఓ విధంగా.

## 7

ఆ ఇంటికి కొంచెం దూరంలో నిలబడి చూస్తున్నాడు విహారి కదలకుండా. విహారి అనుకున్నట్లుగానే ఆ ఇంట్లోంచి ఓ కార్ బయటకి వచ్చింది..

సిద్ధంగావున్న టాక్సీలో ఎక్కి చెప్పాడు డ్రయివర్‌తో, ఆ కారుని అనుసరించమని.

చాలా రోడ్లు తిరిగాక ఓ చిన్న ఇంటిముందు ఆగింది కారు. విహారి చూస్తూనే వున్నాడు టాక్సీలో కూర్చునే. విహారి అనుకున్నట్లుగానే కారులోంచి ఒకతను దిగాడు, చేతిలో రెండు పెద్ద సంచులతో.

దళసరి బ్రవున్ కలర్ క్రాఫ్ట్ పేపర్‌తో చేసిన ఆ సంచులలో ఏం వుంటాయో తెలుసు విహారికి. అతను ఆ ఇంట్లోకి వెళ్ళి, కొన్నిక్షణాల తర్వాత వుత్తచేతులతో బయటకి వచ్చాడు.

అతను కారు ఎక్కి వెళ్ళిపోగానే విహారి టేక్సీ దిగి పది రూపాయలనోటు అందించాడు టాక్సీ డ్రయివర్‌కి. దాదాపు అరగంటసేపు అటూ,ఇటూ తిరుగుతూండిపోయాడు, వెంటనే ఆ ఇంట్లోకి వెళ్ళకుండా.

అరగంట గడిచాక ఆ ఇంటి దగ్గరకి వెళ్ళి తలుపు తట్టాడు కమాండర్ విహారి.

రెండు నిమిషాల తర్వాత తలుపు కొద్దిగా తెరుచుకుంది.

"ఎవరు?" అడిగాడు ఒకతను రెండు తలుపుల మధ్య ఏర్పడ్డ ఖాళీలోంచి చూస్తూ.

బలంగా తోసాడు విహారి తలుపుని. లోపలకి నడిచాడు. అతన్ని దూరంగా నెట్టి తలుపు మూసి లోపల గడియ వేసాడు.

"ఎవరు నువ్వు?" అడిగాడు విహారిని అతను.

"నువ్వెవరు? ఇక్కడెందుకున్నావు?" అడిగాడు విహారి అతని వంక పరిశీలనగా చూసి.

ముప్పైఅయిదేళ్ళుంటాయి అతనికి. కండలు తిరిగిన శరీరం.

క్రూరంగా వున్నాడు కొద్దిగా.

"ఇందాక తెచ్చిన సినిమా రీల్స్ ఏవీ?

"ఓహో? అదా సంగతి?"

ఎగిరి మీదకి దూకాడు అతను. విహారి ముందరనుంచి మెళకువగానే వున్నాడు అతను తనమీద దెబ్బతీయవచ్చని. అతను తనవైపు దూకుతూన్నప్పుడే ప్రక్కకి తప్పుకుని, కుడిచేతికింద, భుజంకింద అతని మెడ ఒడిసిపట్టి నొక్కాడు గట్టిగా.

అతను తన రెండు చేతులతో బలంగా మోదాడు విహారి తలమీద. పట్టు సడలింది. తప్పించుకున్నాడు అతను. విహారి మెరుపులా అతనిమీద పడ్డాడు. అతని తలని రెండు చేతులతో పట్టుకుని బలంగా నొక్కాడు. వెంటనే గబ గబా గోడకేసి బాదసాగాడు వూపిరి పీల్చుకోకుండా, కుక్క తిప్పుకోకుండా.

నాలుగయిదు సార్లు అలా బాది వదిలెయ్యగానే నేల మీద పడ్డాడు అతను. ఒంగోని అతని గుండెలమీద చెయ్యి వేసి చూసాడు విహారి. బ్రతికేవున్నాడు. స్పృహ తప్పింది. అంతే.

తన పేంట్‌కున్న బెల్ట్ విప్పి అతని రెండు చేతులూ వెనక్కి విరచి కట్టాడు.

లోపలకి నడిచాడు. ముందుగదిలో ఓ చిన్న చెక్క బల్లా, కొన్ని కాగితాలు వాటిమీద, వెనక గదిలో వంట సామాగ్రి, ఆ తర్వాత గది స్టోర్ రూం వున్నాయి.

ఓ మూల రెండు ఖాళీ బ్రవున్ కలర్ సంచులు కనిపించాయి నలిపిపారేసి. తలుపు తాళంవేసివుంది గోడకున్న అల్మైరాకి.

ముందు గదిలోకి వచ్చి కాగితాల వంక చూసాడు. విహారికి అర్థంకాని ఏదో భారతీయ భాషలో వ్రాసి వున్నాయి కొన్ని కాగితాలు. మిగతావి తెల్లవి. డ్రాయర్‌లో నాలుగయిదు న్యూడ్ ఫోటోలుకల పుస్తకాలు కన్పించాయి.

ఓ చిన్న డైరీలాంటి పుస్తకంనిండా చాకలి పద్దులు. డబ్బు లెఖలు వగైరాలు.

గోడకి వేలాడుతున్న కేలండర్ మీద నవంబర్ 30వ తారీకుమీద ఇంటూ గుర్తు పెట్టబడి వుంది. దగ్గరకి వెళ్ళి చూసాడు, ఏదో వ్రాసి వుంటే. ఇంగ్లీష్‌లో వ్రాసి వుంది పొడక్షరాలలో.

"బాంబే - మద్రాస్ ఫ్లైట్."

కనుబొమలు చిట్లించి కాస్సేపు ఆలోచనగా చూసాడు దానివంక.

తర్వాత బయటకి వెళ్ళాడు. కొద్దిగా కదులుతున్నాడు అతను. నెమ్మదిగా లేచి నిలబడ్డాడు. కొద్దిగా భయం కన పడింది అతని కళ్ళలో.

"లోపలకు రా."

అతని కాలర్ పట్టుకుని లాక్కెళ్ళాడు విహారి. అతని తలమీదనుంచి రక్తం కారటం అప్పుడు చూసాడు విహారి. గోడకి బలంగా బాదటంవల్ల తల వెనక కొద్దిగా చిట్లింది.

"ఏం కావాలి?" అడిగాడతను కొద్దిగా భయంగా.

"ఆ సినిమా రీల్స్ - బ్లూ ఫిలింస్ - ఎవరిచ్చారు నీకు?" అడిగాడు.

"కష్టమర్."

"ఎవరా కష్టమర్?"

"పేరు తెలీదు."

"వాళ్ళకి ఎప్పుడు ఇచ్చావ్?"

"ఇవాళే ఏడుగంటలకి."

"ఇంకా ఎన్ని వున్నాయి అలాంటి రీల్స్."

"చాలా."

"ఎక్కడివి అవి నీకు?"

"నావి కావు."

"మరెవరివి?"

మాట్లాడలేదు అతను.

"చెప్పు. ఎవరివి?"

"ఏమో?"

"ఎవరివో చెప్తే మాట్లాడకుండా వెళ్ళిపోతాను. లేదా నీ దగ్గరున్న ఆ ఫిల్మ్స్ అన్నీ తగలపెట్టేస్తాను."

అయినా మాట్లాడలేదు అతను.

"దీని అర్థం ఏమిటి?"

కాలండర్ మీద 30వ తారీకుమీద వేసిన ఇంటూ గుర్తూ బాంబే - మద్రాస్ ఫ్లైట్ అని వ్రాసివున్న వైపు చూపించి అడిగాడు విహారి.

నోరు విప్పలేదు అతను. తలవంచుకున్నాడు.

విహారి మామూలుగా అతను తనకు లొంగడని, జవాబు చెప్పడని గ్రహించాడు. బలవంతంగా చెప్పించాలి.

ఓ సారి చుట్టూ చూసాడు.

చిన్న టేబిల్ ఫేన్ వుంది ఓ మూల నేలమీద. దానివంక కాసేపు చూసాడు సాలోచనగా.

"చెప్పవా?" అడిగాడు.

పెదవి విప్పలేదు అతను.

విహారి క్రింద వున్న ఆ టేబిల్ ఫేన్ దగ్గరకి లాక్కు

శ్ాడు అతన్ని. దాని పక్కన కూర్చోబెట్టి, బలంగా రెండు చేతులతో టేబిల్ ఫేన్ రెక్కలచుట్టూ భద్రత కోసం ఏర్పాటు చేసిన తీగలచట్రం తీసేసాడు. ఇప్పుడు టేబిల్ ఫేన్ బోడిగా, బోసిగా వుంది, కేవలం రెక్కలు మాత్రమే కనబడుతూ.

స్విచ్ ఆన్ చేసాడు విహారి.

ఫేన్ రెక్కలు తిరగడం మొదలెట్టాయి. క్రమంగా వేగం అందుకుంది. ఫుల్ స్పీడు పెట్టాడు విహారి.

గిరగిర తిరుగుతున్నాయి టేబిల్ ఫేన్ రెక్కలు.

"చెప్పవా నే నడిగే ప్రశ్నలకి సమాధానాలు?" అడిగాడు విహారి కఠినంగా అతన్ని.

మౌనం వహించాడు అతను.

చటుక్కున అతని ప్రక్కన కూర్చుని తలని, అతని తలని టేబిల్ ఫేన్ వైపు జరిపాడు.

గుంజుకున్నాడు అతను. తన మొహం వేగంగా కదులుతున్న ఆ మూడు రెక్కలవైపు పోతోంది. కళ్ళముందు కనబడుతున్నాయి ఆ రెక్కలు. బలంగా ఎదురు తిరగాలనుకున్నాడు కాని చేతులు కట్టేసివున్నాయి.

ఇంకా దగ్గరగా.

ఇంకా, యింకా దగ్గరగా.

"చెప్పవా?"

అతని మొహంమీద చల్లగా తగులుతోంది టేబిల్ ఫేన్ గాలి. ముందుకు వున్న అతని ముక్కుకు తగిలాయి రెక్కలు.

కెవ్వున అరిచాడు అతను.

ఏం జరిగిందో తెలియలేదు అతనికి. పెదాలమీదనుంచి,

గడ్డంమీదనుంచి క్రిందకి చుక్కలు చుక్కలుగా పడుతున్నాయి రక్తంబొట్లు టపటపా.

ముక్కుదగ్గర బాగా మండుతోంది. భరించలేని విపరీతమైన మంట.

"వద్దు. వద్దు" అరిచాడు బాధగా.

"మరిచెప్పు. ఈసారి నీ మెడ ఆ రెక్కలకి అడ్డుపెడితే తెగి కిందపడుతుంది, నీముక్కులాగానే!"

"చెప్తాను."

"ఎవరు ప్లెషర్ మర్చెంట్స్?"

తలుపు చప్పుడయింది.

"ఎవరో వచ్చారు" అన్నాడు అతను.

"ఎవరు వస్తారు ఈ సమయంలో."

"ఏమో నాకే తెలీదు."

మళ్ళీ తలుపు చప్పుడయింది.

"చెప్పు. ఎవరు ప్లెషర్ మర్చంట్స్?"

"తలుపు చూసిరా."

ఈసారి గట్టిగా, ఆగకుండా తలుపు చప్పుడు వినిపించింది.

విహారి టేబిల్ ఫేన్ ఆపేసి, అతని చేతులకి కట్టిన తన బెల్ట్ సరిగావుందో, లేదో పరీక్షించి, లేచి తలుపువైపు నడిచాడు ఎడంచేతిలో చిన్నకర్రతో.

తలుపు తెరిచాడు.

టెలిగ్రాం డెలివరీమేన్.

సంతకంపెట్టి టెలిగ్రాం అందుకుని చింపి చదివాడు తలుపు గడియవేసి.

"ఫ్రెష్ స్టాక్ నీడెడ్ ఫర్ క్రిష్టమస్."

కలకత్తానుంచి వచ్చింది ఆ టెలిగ్రాం.

దాన్ని మడిచి జేబులో పెట్టుకుని లోపలికి వెళ్ళాడు వాళ్ళీ. చేతులకున్న బెల్ట్‌ని విడిపించుకోవాలని విశ్వప్రయత్నం చేస్తున్నాడు అతను.

"ఇప్పుడు మాట్లాడు. ప్లెషర్ మర్చెంట్స్ ఎవరు?"

"చాలామంది వున్నారు."

"పేర్లు, ఎడ్రసులు చెప్పు."

"నాకు ఒక్కరి పేరే తెలుసు."

"చెప్పు ఎడ్రసుతో సహా."

"మిస్టర్ ధనీలాల్, 32 మెరైన్ డ్రైవ్."

"ఇంకా ఎంతమంది వున్నారు?"

"మరో పదిమందిపైనే."

"నిజమే చెప్తున్నావా?"

"నిజమే."

"నవంబర్ 30 న ఏమిటి?

మాట్లాడలేదు.

"ఏమిటి ఆరోజు?" అడిగాడు విహారి.

"ధనీలాల్ నన్ను ఏర్‌పోర్ట్‌కు రమ్మన్నారు ఆ రోజు."

"దేనికీ?"

"ఏమో?"

"వూరెళ్తున్నారా ఆయన?"

"తెలీదు. రమ్మన్నారు. అంతే."

"నీకు ఇంగ్లీష్ వచ్చా?"

"రాదు."

"నీకు టెలిగ్రాంలు, వుత్తరాలు వస్తూంటాయా ఎక్కడ నుంచయినా?"

"ఏం?"

“సమాధానం చెప్పు.”

“వస్తూంటాయి. ఇందాకా వచ్చింది టెలిగ్రామా?”

“వాటిని ఏం చేస్తావ్?”

“ధనీలాల్‌కు ఇస్తాను వెంటనే. ఈ వ్యాపారానికి సంబంధించిన విషయాలు చూడడానికి ఆయన చాలా మందిని నాలాంటి వారిని నియమించారు అక్కడక్కడ-టెలిగ్రాంలు మొదలయినవి మాకు వస్తే వారికే ఇస్తాం.”

“ఇంకా ఎంతమంది వున్నారు నీలాంటివాళ్ళు?”

“ఏమో?”

“ధనీలాల్ ఎడ్రసు ఏం చెప్పావ్?” అడిగాడు విహారి వెంటనే. ఇందాక తప్పు చెప్పివుంటే మళ్లీ ఆ నంబర్ గుర్తుండకపోవచ్చు, వేరే చెప్పచ్చని.

“32 మెరైన్ డ్రైవ్” చెప్పాడు అతను తడుముకోకుండా.

విహారి ఇల్లంతా వెతికి ఓ తాడు సంపాదించి, అతన్ని అంగుళం కదిలేందుకు వీల్లేకుండా కట్టేసాడు. ఆ మనిషి మీద ఎన్నిరకాలుగా తాడుని చుట్టాడంటే, తాళ్ళతో చేసిన వలలో బంధించారా అన్నట్లుగా కనపడతాడు ఎవరయినా చూస్తే. ఒంటిమీద రెండంగుళాలుకూడా ఖాళీ లేకుండా కట్టాడు అతన్ని. అతను తప్పించుకుంటే తనపని కష్టసాధ్యం అవుతుందని తెలుసు విహారికి.

తర్వాత ఆ బ్లూ ఫిలింస్ అన్నీ తాళం తెరిచి అల్మైరాలోంచి తీసి నేలమీద కుప్పగా పోసాడు. సిగరెట్ వెలిగించుకుని, ఆ అగ్గిపుల్లతో అంటించాడు ఫిల్మ్‌లని.

కిటికీ తలుపులు అన్నీ లోపలకి వేసి గడియపెట్టాడు. ఎలక్ట్రిక్ స్విచ్ ఆపేసాడు. నీళ్ళ గదిలో పంపులు రెండూ బలంగా మూసాడు తర్వాత నీళ్ళు కారకుండా.

తాళం కప్ప అందుకుని, బయటకి వచ్చి తలుపు బయట గొళ్ళెంపెట్టి, తాళంవేసి, తాళంచెవిని జేబులో వేసుకున్నాడు.

నెమ్మదిగా నడవసాగాడు.

## 8

నవంబర్ 30.

సాయంత్రం రాత్రిని ఆహ్వానించే వేళ.

మునిమాపు వేళ.

శాంటాక్రుజ్ ఏర్‌పోర్ట్‌లో మద్రాసు వెళ్ళే విమానం సిద్ధంగావుంది.

షెడ్యూల్ ఫ్లైట్ కాదది.

చార్టర్డ్ ఫ్లైట్.

బాంబేలోని ఓ కాన్వెంట్ విద్యార్థులకోసం, స్టూడెంట్స్ కాబట్టి హాఫ్ ఫేర్‌తో కన్సెషన్‌మీద బయలుదేరుతున్న ఛార్టర్డ్ విమానం.

ఇంకో అయిదు నిముషాలలో బయలుదేరుతుంది. మద్రాసులో వాళ్ళని వదలడానికి బయలుదేరుతుంది. పదిరోజులు దక్షిణ భారతదేశంలోని ప్రసిద్ధ స్థలాలు చూసాక మళ్ళీ వాళ్లు తిరిగి వస్తారు పదిరోజుల తర్వాత.

విమానం నిండా పిల్లలు. ఆడపిల్లలు.

"ఏవ్రో విమానం అది హెచ్ ఎస్_748.

థర్టీఫోర్ సీటర్ ఏవ్రోలో 34 మంది కాన్వెంట్ విద్యార్థులంతా కూర్చుని కబుర్లు, కేరింతలతో గడుపుతున్నారు కాలం.

ఆ 34 మంది పిల్లలకి వీడ్కోలు చెప్పడానికి వచ్చారు వాళ్ళ తలిదండ్రులు. పిల్లలు కొత్తప్రదేశం చూడగలుగు

తున్నారనే సంతోషంతోపాటు, వాళ్ళు ఒంటరిగా వెళు తున్నారనే బాధతో వీడ్కోలు చెప్తున్నారు.

కమాండర్ సీట్లో విహారి కూర్చుని వున్నాడు. కో-పైలట్ లేడు ప్రక్కన.

ఇంజన్ స్టార్ట్ చేసిన తర్వాత విమానం పైకెగరడానికి చాలాసేపు పడుతుంది. అనేక డయల్స్‌లో రీడింగ్స్ చూసుకోవాలి. ఇంజన్‌లోకి గేస్ వదలాలి.

లెక్క పెట్టసాగాడు విహారి.

"ఫోర్, త్రి, టు, ఒన్... జీరో."

రన్‌వేమీద పరిగెత్తసాగింది విమానం. వెంటనే నిర్ణీత ప్రదేశంలో విమానం గాలిలోకి లేచింది. పది హేనువందల అడుగులు చూపిస్తోంది అల్టిమీటర్ కొద్ది క్షణాలలో.

'పబ్లిక్ ఎడ్రస్ సిస్టమ్'లో చెప్పాడు విహారి.

"డియర్ గరల్స్,

వి ఆర్ ఆన్ ది ఎయిర్. ప్లీజ్ లూజ్ యువర్ బెల్ట్స్. హియర్ విగో."

మరో పావుగంట తర్వాత చెప్పాడు విహారి తను వెతుకు తున్న లైట్లు నేలమీద దూరంగా కనపడగానే.

"డియర్ కిడ్స్,

ప్లీజ్ ఫేష్టెన్ యువర్ సీట్ బెల్ట్స్ ఎండ్ స్టాప్ స్మోకింగ్, ఇఫ్ టాల్ యు డు. వి ఆర్ లేండింగ్ ఎగైన్."

'ఆటోమేటిక్ పైలట్' బటన్ నొక్కి కాక్‌పిట్ తలుపు తెరుచుకుని కేబిన్‌లోకి వచ్చాడు.

అప్పటికే చాలామంది సీట్ బెల్ట్స్ కట్టుకుంటున్నారు; చిన్న పిల్లలు కాబట్టి లేకపోతే విమానంలోంచి పడిపోతా రేమోనని భయంతో త్వరత్వరగా కట్టుకుంటున్నారు.

పర్సర్ (మేల్ ఎటెండెంట్), ఏర్ హాస్టెస్ వాళ్లకి సహాయం చేస్తున్నారు.

"దేనికి మళ్ళీ దిగడం?" అడిగాడు పర్సర్, విహారిని కొద్దిగా ఆశ్చర్యంగా.

"ఎమర్జెన్సీ లాండింగ్."

"ఏమయింది?" అడిగాడు ఖంగారుగా.

"ఏం కాలేదు. వెనక్కి రమ్మని ఆదేశించారు."

"మద్రాస్ వచ్చేసామా అప్పుడే?" అడిగింది ఓ పాప.

"లేదు" అన్నాడు విహారి నవ్వి.

అందరూ పదిహేను ఏళ్ళలోపు వాళ్ళే. పదినుంచి పదిహేనులోపు. ముప్పైనాలుగుమంది మొత్తం.

వాళ్లవంక చూసి చిన్నగా నిట్టూర్చి తలుపు తెరచుకుని మళ్లీ కాక్‌పిట్‌లోకి వెళ్ళాడు.

చకచకా డయల్స్ అన్నీ చెక్ చేసాడు. టేక్ ఆఫ్ తేలిక గాని ఏర్‌క్రాఫ్ట్ లేండింగే చాలా కష్టమయిన పని. దిగబోయేముందు అనేక డయల్స్ చెక్ చేసుకోవాలి.

ఆల్టిమీటర్, ఆర్. పి. ఎమ్ ఇండికేటర్ (రివల్యూషన్స్ ప్రొపెల్లర్ మీటర్) అవుట్‌సైడ్ ఎయిర్ స్పీడ్ ఇండికేటర్, కేబిన్ ప్రెషర్ గేజ్, ఇవన్నీ సరిగా వున్నాయో లేవో చూసుకుని, మేప్‌లో తన పొజిషన్ చెక్ చేసుకున్నాడు.

తను దిగేది ఆధునాతనమయిన ఏర్‌పోర్ట్‌లో కాదు. ఓ నేలమీద. చీకట్లో. కష్టం, అలవాటుపడ్డ పైలట్‌కి తేలికే.

గ్లైడ్ స్కోప్ వుపయోగించి, ఇంస్ట్రుమెంటల్ లాండింగ్ సిస్టమ్ ఆన్ చేసాడు.

రేట్ ఆఫ్ డిసెంట్ ఇండికేటర్ మీద కేంద్రీకరించాడు తన దృష్టి.

నిమిషానికి అయిదువందల అడుగులు దిగుతున్నాడు. వెయ్యి అడుగులదాకా కూడా దిగచ్చు.

రన్ వేలాంటి నేలమీద ఆగింది, విమానం దిగి, కొంచెం దూరం పరిగెత్తి.

చీకట్లో నించోనున్న ఓ పదిమంది చేతుల్లో పొడవాటి లాంతీలతో వచ్చారు విమానం తలుపు దగ్గరకి. మెట్లు లేవు ఎటాచ్ చేయడానికి.

చిన్నపిల్లలు చీకటిని చూసి దడుసుకున్నారు. పెద్దవాళ్లు ఆశ్చర్యపడ్డారు కొద్దిగా.

అయిదు నిముషాలలో విమానంలోంచి అంతా – విహారి తప్ప, మిగతా 36మంది దిగబడ్డారు బలవంతంగా, ఏడుపుల మధ్య.

"ఎంత దూరం ఇక్కడనుంచి?" అడిగాడు విహారి ఒకళ్ళని.

"ఫర్లాంగుకూడా వుండదు. రండి చూద్దురుగాని."

మరో పావుగంటలో ఓ పెద్ద కాంపౌండ్ లోకి వెళ్ళారు అంతా జీప్స్ లో. విహారికూడా వాళ్ళని అనుసరించాడు. ఆ కాంపౌండ్ లో సినిమాహాల్స్ లాగా వున్న నాలుగయిదు పెద్ద హాల్స్, పైన రేకుల కప్పులతో, వాసయోగ్యమైన ఓ పాతిక చిన్నచిన్న టెంపరరీ హాట్ మెంట్స్ వున్నాయి దానికి చుట్టుప్రక్కల.

విహారిని ఆ సినిమాహాల్స్ లోకి–స్టుడియో ఫ్లోర్స్, హాల్స్ కావు – తీసుకవెళ్ళి చూపించారు. అధునాతనమైన మూవీ కెమేరాలు, లైటింగ్స్ ఏర్పాట్లు, సెట్స్ కట్టడానికి వీలుగా పరికరాలు మొదలైనవన్నీ వున్నాయి. ఓ హోటల్ గది సెట్ కట్టి వుంది సిద్ధంగా.

ఆ హాట్‌మెంట్స్‌లో పిల్లలు, చిన్నపిల్లలు, పెద్దవాళ్ళు, ఆడ, మొగ, అందరి మొహాల్లో నైరాశ్య, విచారం, విషాదం, బ్రతుకుమీద భారం ద్యోదక మవుతున్నాయి. వాళ్ళచేత బలవంతంగా నటింపచేసేందుకు, పారిపోకుండా చూసేందుకు పాతికమందిదాకా వున్నారు బలాఢ్యులయిన వాళ్ళు చేతుల్లో లాఠీలతో. వాళ్ళ శరీరంమీద చిన్న గీత కూడా అవకుండా బాధించి తాము చెప్పినవాటికి ఒప్పుకునేలా చేసే పద్ధతులు చాలా తెలుసు ఆ బలాఢ్యులకి.

చాలామంది అర్థ నగ్నంగా వున్నారు. కట్టుకునేందుకు బట్టలుకూడా ఇవ్వటం లేదు. అంగ సౌష్టవం పోకుండా వుండేందుకు మాత్రం తిండి పెడుతున్నారు కడుపునిండా.

# 9

మరో పావుగంటలో విహారి విమానంలో వున్నాడు కాక్‌పిట్‌లో.

విమానం స్టార్ట్ చెయ్యగానే ఎక్కారు పన్నెండుమంది ప్లెషర్ మర్చెంట్స్.

విహారికి తెలుసు వాళ్లు అంతా ప్లెషర్‌మర్చెంట్స్ అని. ఈ బ్లూ వరల్డ్ సృష్టించి, ఆ ప్రపంచాన్ని ప్రజలకి అందించి డబ్బు చేసుకుంటున్న వ్యాపారస్థులు వాళ్ళందరూ.

అంతా స్వయంగా సంగతి సందర్భాలు తణిఖీచేసేందుకు వచ్చారు, క్రిస్టమస్ న్యూ ఇయర్ దగ్గర పడ్డాయి కాబట్టి ఫిల్మింగ్ చురుకుగా జరుగుతోందో, లేదో చూసుకోడానికి.

క్రిస్టమస్ లోపల కొత్త బ్లూఫిలింస్ సిద్ధంచేసి ప్రపంచం లోని నలుమూలలకీ పంపాలి. నిర్విరామంగా జరుగుతోంది ఫిల్మింగ్.

అయిదు నిముషాల తర్వాత ఆటోమేటిక్ పైలట్ స్విచ్

ఆన్ చేసాడు విహారి. కాక్‌పిట్‌లోంచి కేబిన్‌లోకి వెళ్ళాడు. ఏమిటన్నట్లుగా చూసారు ప్లషర్ మర్చెంట్స్.

"మీ పేర్లు, వృత్తులు తెలుసుకోవచ్చా!" అడిగాడు సిగరెట్ అంటించుకుని మామూలుగా.

"దేనికి?" అడిగాడు ఒకడు.

"పూరికే."

"నో."

వెనక దాచివుంచిన కెమేరా తీసి నాలుగుసార్లు గబగబా క్లిక్‌మనిపించాడు.

"ఏమిటిది? ఎందుకు ఆ పని చేసావ్?" లేచాడు కోపంగా ధనీలాల్.

"పూరికే. నా ఆల్బంకి."

కాక్‌పిట్‌లోకి వెళ్ళి తలుపు లోపల గడియ వేసుకున్నాడు విహారి వెంటనే. కెమేరా ఓ ప్రక్కన పెట్టి వైర్‌లెస్ సెట్ అందుకుని శాంటాక్రుజ్ ఏర్‌పోర్ట్‌ని కాంటాక్ట్ చేసి అడిగాడు:

"డసీజ్ ఛార్టర్ ఫ్లైట్ ఫ్రమ్ బాంబే టు మద్రాస్. టేప్ రికార్డర్ ఆన్ చెయ్యండి వెంటనే."

శాంటాక్రుజ్‌లో వైర్‌లెస్ వుద్యోగి టేప్ రికార్డర్ ఆన్ చేసాడు రిసీవర్ పికప్‌కి కనెక్ట్ చేసి.

"ఏమయింది ఇందాకటినుంచి? రేడియో కాంటాక్ట్ లేదే గంటనుంచి?"

"నా పేరు విహారి. కమాండర్ విహారి. ఈ ఫ్లైట్ షెడ్యూల్డ్ పైలెట్స్ ఇద్దరూ తాళ్ళతో కట్టబడి శాంటాక్రుజ్ ఏర్‌పోర్ట్ రన్‌వే ప్రక్కన చీకటిగా వుండేచోట పడేయబడ్డారు. వాళ్ళని విడిపించండి.

ప్లెషర్ మర్చెంట్స్ అనే ఓ పన్నెండుమంది ఆ పనికి కారణం. వాళ్ళలో ఒకరయిన సేట్ ధనీలాల్ వయసు ఏభైతొమ్మిది, ఎడ్రసు 32 మెరైన్ డ్రైవ్, బొంబేని కలుసుకుని ఓ చిన్న అబద్ధం చెప్పాను. నమ్మారు నన్ను పూర్తిగా.

ఛార్టరు ఫ్లైట్‌లో 34 మంది కాన్వెంట్ విద్యార్థినులని తీసుకువెళ్ళి వాళ్ళ స్టూడియోలకి చేరిస్తే నాకు పాతిక వేలు ఇస్తామని ఒప్పుకున్నారు. బొంబే సమీపంలో వున్న...”

రివాల్వర్ పేలిన చప్పుడు.

లోపల బోల్ట్ వేసుకున్నా కాబిన్ నుంచి కాక్‌పిట్‌కున్న తలుపు తెరచుకుంది అకస్మాత్తుగా. ధనీలాల్ లోపలకి వచ్చాడు అకస్మాత్తుగా పొగలుకక్కుతున్న రివాల్వర్‌తో.

విహారి చెప్పటం ఆపి వెనక్కి తిరిగి చూసాడు ఆశ్చర్యం నటిస్తూ—

“ఏమిటి?” అడిగాడు.

“అంతా గమనిస్తూనే వున్నాను. నువు నా దగ్గరకి వచ్చిన దగ్గరనుంచి నీ గతచరిత్ర గురించి ఆచూకీ తీయించాను. నీ మీద నమ్మకం పోయింది. ఇదివరలో నువు డబ్బుకి ఆశపడి ఎలాంటి పాడుపనీ చెయ్యనివాడివి, ఇప్పుడే ఎందుకు చేస్తున్నట్లు? మర్యాదగా విమానం దింపేయి వెంటనే బయలుదేరినచోట.”

“ఎక్కడా రన్‌వే లేదు క్రింద. నేను చెప్పేది...”

“ఢాం.”

ధనీలాల్ చేతిలోని రివాల్వర్ పేలింది. గుండు విహారి కుడి భుజంలో గుచ్చుకుంది.

“క్రేష్‌లేండ్ చెయ్యి వెంటనే. రక్తం కారిపోతుంది ఆలస్యం చేస్తే. క్రిందకి దిగితేనే నీకు వైద్యసదుపాయం లభించేది.”

మెరుపులా లేచాడు విహారి అంత బాధలోనూ. అనుకోలేదు, ఎదురుచూడలేదు ధనీలాల్ విహారి ఎదురు తిరుగుతాడని. క్షణకాలంలో ధనీలాల్ క్రిందపడ్డాడు. రివాల్వర్ విహారి చేతిలోకి వచ్చేసరికి మరో రెండు సార్లు పేలింది విమానంలో రివాల్వర్.

అదృష్టవశాత్తు కేబిన్ వైపు గురిపెట్టబడివుంది రివాల్వర్. రెండు గుళ్ళు వెళ్ళి విమానం కిటికీకి అమర్చిన గాజు పలకలకి తగిలాయి. కాక్‌పిట్‌కి ఏంకా లేదు.

అంతే!!

గాజుపలక బద్దలవగానే ప్రెషరైజ్ చేయబడ్డ విమానం కేబిన్‌లోకి బయటిగాలి ఒక్కసారిగా దూసుకువచ్చింది. 4,500 అడుగుల ఎత్తున వందలమైళ్ళ వేగంతో వెళ్తున్న ఆ విమానం కేబిన్‌లోకి గాలి దూసుకువచ్చింది.

ధనీలాల్‌ని బలమంతా వుపయోగించి బయటకి, కాబిన్ లోకి నెట్టాడు విహారి. నెడుతూ చూసాడు. ఇద్దరు పగిలిపోయిన ఆ గాజు కిటికీలోంచి బయటకి, విమానంలోంచి బయటకి గాలి తీవ్రత చేత లాగివేయబడ్డారు. అరుస్తూ బయటకి పడిపోయారు వాళ్ళు.

పుస్తకాలు, సీట్లకి కట్టివున్న గలీబులు ప్రతీ చిన్న వస్తువు గాలిచేత ఆ కిటికీలోంచి లాగివేయబడుతోంది బయటకి. అంతా సీట్లని గట్టిగా పట్టుకుని బయటకి, గాలి లాగుతూంటే అరుస్తున్నారు ప్రాణభయంతో.

విహారి క్షణకాలం ఆలోచించాడు. వాళ్ళంతా పెద్ద మనుషులు. చట్టం కళ్ళు కప్పగలరు. చట్టం కళ్ళు తెరచినా దాని నోరు మూసి, చేతులు, కాళ్ళు విరగ్గొట్టగలరు తమ అధికారంతో, ధనబలంతో. వీళ్ళని న్యాయస్థానానికి అప్ప

గించినా, రుజువులు దొరకవు. దొరికినా న్యాయస్థానం విధించే శిక్ష, అసలు శిక్షఅంటూ విధిస్తే, వీళ్ళ పాపానికి సరిపడా విధించదు.

వీళ్ళని వదిలివేస్తే అనేకమంది అమాయకమయిన వాళ్ళు వీళ్ళ వ్యాపారానికి బందీఅయి శాశ్వతంగా బలి అవుతారు. వీళ్ళని వదలకూడదు. వీళ్ళని వదలకూడదు. అవును. తన ప్రాణం పోయినా సరే వీళ్ళని వదలకూడదు ఎంతమాత్రం.

తన చేతిలోని రివాల్వర్‌తో గురిచూసి మూడు కిటికీల కున్న అద్దాలని పగలకొట్టాడు విహారి. గాలి ఉధృతంగా వచ్చింది అన్నివైపులనుంచి. మిగిలిన కిటికీల కున్న గాజు తలుపులు కూడా చిట్లిపోతున్నాయి ఆ గాలి వుధృతానికి.

అతి బలవంతంమీద కాబిన్‌కీ, కాక్‌పిట్‌కి మధ్యవున్న తలుపు వెయ్యడానికి ప్రయత్నించి వేసాడు. ఆ తలుపు గాలి ప్రెషర్‌కి ఏ క్షణంలోనయినా విరిగిపోవచ్చు. తను కూడా బయటకి నెట్టివేయబడవచ్చు వాళ్ళలాగే.

తన సీట్లో కూర్చుని, సీట్ బెల్ట్ కట్టుకుని విమానాన్ని ఇంకా పైకి తీసుకువెళ్ళాడు 7500 అడుగుల ఎత్తు. కాబిన్ ప్రెషర్ గేజ్ వంక చూసాడు 'జీరో' చూపిస్తోంది.

గబగబా వైర్‌లెస్ సెట్ తగిలించుకుని చెప్పాడు భుజం నుంచి రక్తం ఇంకా కారుతూంటే.

"బాంబేకి వుత్తరాన ఇరవైఏడు మైళ్ళ దూరంలోవున్న పంచవటి సేవాశ్రమంలో బ్లూ ఫిలింస్ తయారుచేస్తున్నారు. అక్కడ అనేకమంది చిన్నపిల్లలని బంధించి వుంచారు. వాళ్ళని వెంటనే విడిపించడం మీ బాధ్యత.

ఆ పన్నెండుమంది ప్లెషర్ మర్చెంట్స్‌ని కలిపి తీసిన రీల్ వున్న కమేరాని పేరాచ్యూట్‌లో 16 డిగ్రీస్

ప్రాంతంలో వసులుతున్నాను. వాళ్ళందరినీ యిప్పుడే ఫోటోలు తీశాను. బహుశ, వాళ్ళలో ఎవరూ బ్రతుకుతా రనుకోను."

గబగబా పేరాచ్యూట్ కి కెమేరా కట్టి, "ఇజెక్ట్" అని వ్రాసివున్న బటన్ మీద వేలు వుంచాడు. అది నొక్కితే ఆటోమేటిక్ గా పేరాచ్యూట్ క్రింద పడిపోతుంది విచ్చుకుని.

"వాళ్ళందరి మీద కసి తీర్చుకున్నాను..."

"హలో విహారి. ఏం అబద్ధం ఆడావు ధనీలాల్ తో. ఎలా నమ్మాడు నిన్ను ధనీలాల్?" అడిగారు అవతలనుంచి తాము విన్నదంతా నమ్మలేనట్లుగా.

"అసలు దేనికి ఇదంతా చేసావు?" అడిగారు మరొకరు.

"దుర్మార్గులు" పళ్ళు పటపట కొరికాడు కమాండర్ విహారి. "ఓ పోర్నోగ్రఫీ పుస్తకంలో చూసాను బొమ్మ. తర్వాత 'ది స్కూల్ గర్ల్' అనే లెస్బియనిసమ్ తో నిండిన బ్లూ ఫిలిం చూసాను. ఆ రెండిటిలో వున్న పద్మాలు గేళ్ళ పిల్ల నా..."

"స్మి?"

దుఃఖాన్ని ఆపుకుంటూ చెప్పాడు విహారి:

"నా చిన్న చెల్లెలు. మూడేళ్ళ క్రితం తప్పిపోయింది. నా చిన్న చెల్లెలిని ఎత్తుకు వెళ్ళి ఈ ప్లెషర్ మర్చెంట్స్ ఆ విధంగా వాడుకున్నారు తమ వ్యాపారం కోసం. అందుకే అందరినీ నా ప్రాణం పోతున్నా..."

కాబిన్ కీ, కాక్ పిట్ కి, మధ్య తలుపు పగిలిపోయింది పెద్ద శబ్దంతో. హోరున గాలి తోసుకువచ్చింది. కాక్ పిట్ నిండా గాలి, చెవులు చిల్లులుపడే రొద. వినపడటంలేదు

ఎంత బిగ్గరగా అరచి చెప్పినా.

విమానంపని అయిపోయిందని గ్రహించాడు విహారి, ఓ మూల పొగచూడగానే.పూర్తిగా ధ్వంసం అయిపోతోంది.

'ఇజెక్ట్' బటన్ నొక్కాడు విహారి.

తెల్లటి పేరాచ్యూట్ మరుక్షణంలో విడిపోయింది విమానంనుంచి, నేలవైపుకు కెమెరాతో.

నాలుగయిదు క్షణాల తర్వాత ఏవ్రో HS-748 గాలిలో పేలిపోయింది గేసొలిన్ టేంకర్ అంటుకుని.

బ్లూ ఫ్లేమ్స్—నీలి మంటలు ఆకాశం నిండాయి.

—: ఐపోయింది :—